ప్రముఖ ఏకైక టాల్గా యూరోప్ విభజన — 3-వ పేజీ

ఆంధ్రపత్రిక

— పారిశ్రామిక విధానం — 2-వ పేజీ

317035

The Andhra Patrika, Madras } Regd. No. M. 1118 Vol. 34 No. 329 TUESDAY 23rd MARCH 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"యుద్ధం వస్తే భారతదేశం తాటస్థ్యాన్నే పాటిస్తుంది"

అఖిల ఆసియా యువజన మహాసభలో గాడ్గిల్ ఉద్ఘాటన

ప్రపంచశాంతికి సత్యాగ్రహ మహాస్త్రమే ఉత్తమ సాధనమని ఆచార్యరంగా ఉద్బోధ

బొంబాయి, మార్చి 21: "మూడవ ప్రపంచయుద్ధం వస్తే, భారతదేశం దానిలో చేరక, దూరంగా వుంటుంది. ఈ విశాల ప్రపంచంలో మాకు శత్రువులెవ్వరూ లేరు. ఇతరులమీద దురాక్రమణ చేయాలనే దుశ్చింత మాకెంతమాత్రం లేదు. కాని మా స్వాతంత్ర్యానికి ఆపద వచ్చేట్లయితే, యువజనులందరికీ నిర్బంధ సైనిక సేవను విధించి, ఎన్నో త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకుంటాము. ఇతర ఆసియా దేశాలు కూడా యుద్ధానికి దూరంగా వుండవలసినదని నేను సలహా ఇస్తున్నాను. ఆసియా దేశాలన్నిటిలోనూ ఉన్న సామాన్య ప్రజానీకం అంతా దృఢంగా నిలబడి, పెట్టుబడిదారుల మద్దతుతో ప్రజాస్వామ్యాలు ఉదార నియంతృత్వంతో జరిపే పోరాటంలో ఎంతమాత్రమూ పాల్గొనబోమని విస్పష్టం చేయాలి." అని ఇండియా ప్రభుత్వంలో గనులు వగయిరా శాఖామంత్రి ఎన్. వి. గాడ్గిల్‌గారు ఈవేళ సాయంత్రం ఆజాద్ మైదానులో అఖిల ఆసియా యువజన మహాసభోత్సవాలకు సంబంధించిన ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

ఆయన ఈ క్రింది విధంగా ప్రసంగించారు:

"యూరప్‌లో రణదుందుభులు మోగుతున్నవి. ..."

ప్రజాస్వామ్యానికి అహింస అవసరం

ప్రజాస్వామ్యం జయప్రదంగా నిర్వహించబడాలంటే, అది అహింసా యుత ... మాత్రమే సాధ్యమవుతుంది. ... ఇంకా ప్రపంచంలో గోచరిస్తూనే వున్నవి."

... ప్రదర్శనంలో పాల్గొన్న వివిధ దేశాల ...

(3-వ పేజీ చూడుడు)

టీ, కాఫీల పై సుంకం తగ్గింపు

ఆదాయపు పన్నుకు రు. 3000 ల పరిమితి

ఆర్థిక బిల్లులో సెలెక్టు కమిటీ సవరణలు

న్యూఢిల్లీ, మార్చి 22: ఆర్థిక బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక తయారై ఈ ఉదయం అదినివేశ శాసనసభలో ప్రవేశపెట్టబడింది. ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌లో ప్రతిపాదించిన పన్నులలో చాలాభాగం సంస్కరింపబడినవి.

సాలీనా మూడు వేల రూపాయల ఆదాయం వున్న వ్యక్తుల మీద మాత్రమే ఆదాయపు పన్ను విధించడం అవసరమన్నది ఈ సంస్కరణలలో ప్రధానమైనది. ఇదివరకు రు 2500 ల ఆదాయం పైనే పన్ను విధింపబడేది. కాఫీ, తేయాకుల పై రెట్టింపుగాక, నూటికి 50 వంతులు మాత్రమే సుంకాన్ని పెంచాలన్నది మరొక సూచన. వనస్పతిపై ఎగుమతి సుంకాన్ని, ఎక్సయిజుడ్యూటీని తగ్గించారు.

ఎస్టేట్ డ్యూటీబిల్లు ప్రతిపాదన

సెలెక్టుకమిటీ నివేదిక

... మునిసిపల్ పన్నులలో ఏ వ్యక్తి అయినా లోగడ చెల్లించిన డబ్బు మొత్తాన్ని ఆదాయపుపన్ను చట్టంకింద పన్ను మొత్తాన్ని లెక్క చూసేటప్పుడు మినహాయించడం ...

(3-వ పేజీ చూడుడు)

దూర, మధ్యప్రాచ్యాలలో బ్రిటిష్ ఆర్థిక బాధ్యత

అమెరికా అపేక్షపై డెయిలీ ఎక్స్‌ప్రెస్ విమర్శ

లండన్, మార్చి 22: ఆస్ట్రేలియా, ఇండియా, న్యూజీలెండు, ఈజిప్టులలో బ్రిటిష్‌వారికున్న ఆర్థికబాధ్యతలను, వలసలను అమెరికాకు అప్పగించి వేసిన ... బ్రిటిష్ సామ్రాజ్యభాను డస్తమించినట్లేనని సామ్రాజ్యవాద పత్రిక "డెయిలీ ఎక్స్‌ప్రెస్" నేడు ఒక జోస్యం చెప్పింది.

... ఈ పత్రిక వ్రాసింది.

బ్రిటిష్ ప్రభుత్వ నైతికనియమాలను దక్షిణాఫ్రికా క్రమంగా స్టెర్లింగ్ కూటమి నుండి తప్పించుకోవాలని చూస్తోందని కూడా ఆ పత్రిక ఆరోపించింది.

ప్రజాస్వామ్య సోషలిస్టు పద్ధతిపై ఆసియారాజ్యాల పునర్నిర్మాణావశ్యకత

నాసిక్ మహాసభలో సోషలిస్టుపార్టీ విజ్ఞప్తి

నాసిక్, మార్చి 21: అంతర్జాతీయ పరిస్థితులు శీఘ్రముగా విషమస్థితికి వచ్చుచున్నందువలను, శాంతి, ప్రపంచ ప్రభుత్వ సాధనకై ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థపై ఆధారపడుచున్న దేశములు ఏకమై ...

... బలమును వృద్ధిచేయవలెనా అను వానిలో భారతదేశము ఒకదాని నెంచుకొనవలెనని తీర్మానము తెలిపెను.

డా॥ రాంమనోహర్ లోహియాగారు తీర్మానమును ప్రతిపాదించుచు స్వాతం ...

... సరాసరి మనుష్యులను చేర్చుకొనుట (2) కష్టము, అనుమతి క్రమముగా బంధించిన నియమనిషేధముల నన్నిటిని తొలగించుట (3) మార్గమధ్యమ, అనగా ఇండియా ప్రభుత్వము, సంస్థానాధీశులు, సంస్థాన ప్రజల

(3-వ పేజీ చూడుడు)

మిత్రమండలి జర్మనీ కంట్రోల్ కౌన్సిల్ అంతమైనట్లే

సమావేశంనుంచి సోవియెట్ ప్రతినిధి నిష్క్రమణపై అభిజ్ఞుల ఊహ

బెర్లిన్, మార్చి 21: జర్మనీపాలనకై ఏర్పడిన అగ్రరాజ్య చతుష్టయ కంట్రోల్ కౌన్సిల్‌నుండి, వైదొలగడానికి సోవియట్ రష్యా నిశ్చయించుకొన్నట్లు యివాళ మరింత స్పష్టంగా కన్పిస్తున్నది.

కడచిన రాత్రి కంట్రోల్ కౌన్సిల్ సమావేశాన్ని ఆకస్మికంగా వాయిదా వేసి, సమావేశంనుండి సోవియట్ ప్రతినిధి మార్షల్ వాసిల్ సొకొలొవిస్కీ నిష్క్రమించడంతో అగ్రరాజ్యచతుష్టయం కంట్రోల్ కౌన్సిల్ భవిష్యత్తు సందిగ్ధస్థితిలో పడింది.

జర్మనీలో సోవియట్ సైనిక ప్రభుత్వ పత్రిక "టాగ్లీచ్ రుండ్‌షా" "పాశ్చాత్య రాజ్యాలు కంట్రోల్ కౌన్సిల్‌ను నాశనం" చేశాయని, ఇక కంట్రోల్ కౌన్సిల్ జీవితం అంతమైనట్లేనని "పెద్ద శీర్షికలలో" ప్రకటించింది. ...

కార్మికనాయకులు ప్రస్తుతానికైనా విభేదాలను మరవాలి

అధికోత్పత్తికై జగ్జీవనరాం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 21: "ఆర్థిక స్వాతంత్ర్యమంటే మన అవసర పదార్థాలకు విదేశాలమీద ఆధారపడకుండా వుండటమని కూడా చెప్పవలసివున్నది. మనము ఎన్నో పదార్థాలకు విదేశాలమీద ఆధారపడి వున్నామన్న విషయాన్ని యుద్ధం నిరూపించింది. విదేశాల దిగుమతులు ఆగిపోయి, బ్లాక్‌మార్కెట్టు పెరిగిపోవటంతో దేశ ఆర్థికవ్యవస్థ తల్లక్రిందులై, ధరలు ఆకాశానికి అంటి, సామాన్యప్రజలు నలిగిపోతున్నారు. ప్రజలు ఈ బాధలకు గురికా...

... చాల వరకు కార్మికులకు అన్యాయం తొలగిపోతుంది. ప్రత్యేక అర్థిసెన్సు ద్వారా అవసర అధికారాలను తీసుకుని, కార్మికులకు ప్రావిడెంటుఫండు పథకాన్ని కూడా నెలకొల్పబోతున్నాము. కార్మికులకు సరియైన, ఉత్తమమైన జీవన సౌకర్యాలను కలిగించేటంతవరకూ, వారికి గౌరవనీయమైన పరిస్థితులను కలిగించేవరకూ, మేము నిద్రపోము."


తిరుచినాపల్లి మిల్లులపని తిరిగిప్రారంభం

యుద్ధం ఇంతలో రాబోదని నెహ్రూ విశ్వాసం

సైనికవిన్యాస సందర్భంలో ప్రధాని ఉపన్యాసం

న్యూఢిల్లీ, మార్చి 22: భారతప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఇవాళ ప్రొద్దున ఇక్కడ జరిగిన సైనిక విన్యాసం సందర్భంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు :—"ఆసన్న భవిష్యత్తులో యుద్ధం రాదని నా గాఢ విశ్వాసం. మనం శాంతి ... లో ఏ ఇతర దేశంమీద మనము కుట్రలు పన్నడం లేదు. ఆత్మరక్షణ చేసుకొని దానికి మన నిజ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొడానికి మనం కృతనిశ్చయులమై ఉన్నాము."

ప్రధానమంత్రి ఢిల్లీ ప్రాంత సేనాధిపతితో ...



నేటి పంచాంగం

సర్వజిత్ సం॥ ఫాల్గున శు॥ త్రయోదశి
1948 సం॥ మార్చి 23 మంగళవారం
మం॥ త్రయోదశి ఘ 8-8ను ప 11-30 స్త్రం
సా 6 39 ల 8-5 వ
శు॥ చతుర్దశి మార్చి 24 బుధవారం
బు॥ చతుర్దశి ఘ 11-45 పూ॥ఫ ఘ 8-56 వ
ప 8-26 ల 4 52 వ

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ ఫాల్గున శు॥ త్రయోదశి
మంగళవారము

ట్రీస్టీ

ట్రీస్టీ రేవుపట్టణము ఇటలీకి ఇవ్వవలెనను ప్రతిపాదనను అమెరికా, బ్రిటను, ఫ్రాన్సులు రష్యాకు తెలియజేసినవి. ఇటలీతో చేసిన సంధిపత్రమున ఈ అంశమును చేర్చవలెనని సూచించినవి. ట్రీస్టీ తమ్ము, తమ వశము కావలెనని ఇటలీ సంధిపత్ర రచన సందర్భమున యుగొస్లావియా ఇటలీలు తీవ్రముగ వాదించినవి. కానిచివరికి, అంతర్జాతీయ ప్రదేశముగ నుండుటకు తీర్మానించబడెను. ఈ ఒప్పందము 1947 సెప్టెంబరు నందు చేయబడినప్పటికీ ఇంతవరకు దాని నమలు జరుపుటకు వీలులేకపోయినది. ఆ తీర్మానము ననుసరించి భద్రతాసంఘము ట్రీస్టీకి గవర్నరును నియమించవలసియుండెను. ఆ పదవికి నియమించబడవలసిన వ్యక్తి ఇటలీ, యుగస్లావియా ట్రీస్టీ దేశస్థుడు కాకుండవలెను. రష్యా సూచించిన వ్యక్తి అమెరికా బ్రిటనులకు అంగీకారము కాలేదు. బ్రిటను అమెరికాల సూచన రష్యాకు అంగీకారము కాలేదు. అందువల్ల 1947 సెప్టెంబరు తీర్మానము అమలుజరుగక నిలచిపోయి, ట్రీస్టీ అమెరికా, ఇంగ్లాండు, యుగస్లావియా సేనాధిపతులచే పాలింపబడుచూ వచ్చినది. అయితే ఈ మూడు దేశములు సమష్టిగా పరిపాలన సాగించుట గాక, ఉత్తరభాగమున, బ్రిటను అమెరికాలు, దక్షిణభాగమున యుగస్లావియా తమ ఆధిపత్యమును సాగించుచూ వచ్చినవి. పేరునకు మాత్రము యుగొస్లావియా గాని, వాస్తవమునకు వ్యవహారములు దిద్దుచున్నది రష్యా అని అందరెరిగిన విషయము.

అమెరికా, ఫ్రాన్సు, బ్రిటనులు మొదటినుండీ ట్రీస్టీ ఇటలీకి చెందవలెననే పట్టుపట్టుచూ వచ్చినవి. అయితే ఇప్పుడు పూర్వ తీర్మానమునకు విరుద్ధముగ ట్రీస్టీ ఇటలీ కివ్వవలెననుటకు వారు తెలియజేసిన కారణములు తృప్తికరముగ కనుపడవు. ప్రజాప్రభుత్వ పద్ధతికి విరుద్ధముగ యుగస్లావియా పరిపాలన సాగించి, ట్రీస్టీ ప్రజల అభిమత ప్రకారము ట్రీస్టీని ఏర్పరుచుటకు అసాధ్యము చేసినదని [illegible] అందువల్ల ట్రీస్టీని తిరిగి ఇటలీ వశము చేయవలెనని వారు సూచించిరి. ఇది కేవలము వాదము కాని, అంతర్యము వేరు. ట్రీస్టీ సైనికరంగమునందు ప్రాముఖ్యమున్న రేవు. పశ్చిమ యూరపు [illegible] రష్యా [illegible] వ్యవహారము, ట్రీస్టీ తిరిగి ప్రాముఖ్యమునకు వచ్చుట సహజము. అదీకాక రేపు ఏప్రిల్ 18 న ఇటలీలో ఎన్నికలు జరుగనున్నవి. అక్కడ రష్యాకు అనుకూలముగు కమ్యూనిస్టులు విజయమొంది అధికారమునకు రాకుండ అమెరికా, బ్రిటను, ఫ్రాన్సులు ఆత్రము చూపుచున్నవి. అందు కనుకూలముగ పరోక్షచర్యలు జరుపుచున్నవి. కమ్యూనిస్టులయెడ అభిమానము సంపాదించుటకుగాను రషియా, ఇటలీ నౌకల సంపదలో తనభాగమును వదులుకొందునని ప్రకటించినది. ఇప్పుడు అమెరికా, బ్రిటను, ఫ్రాన్సులు ట్రీస్టీ ఇటలీకి ఇవ్వవలెనని తెలియజేసినవి. అంతేగాక, కమ్యూనిస్టులకు ఓటుచేసి వారికి విజయము సంపాదించిన అమెరికా మార్షల్ పథకముక్రింద ఇటలీకి సహాయము చేయమని కూడ హెచ్చరిక చేయబడినది. ఇటలీ ఎన్నికలందు ప్రమేయము కలిగించుకోనవలదని అమెరికా అధ్యక్షుడు ట్రూమను రష్యాను హెచ్చరించెను. ఎరిత్రియా, సోమాలీలాండులను తిరిగి ఇటలీ ఆధిపత్యమున ఉంచు ప్రతిపాదనను అమెరికా బలపరచనున్నట్లు కూడ వార్తలువచ్చినవి.

మార్షలు పథకమును అనుసరించి సహాయము చేయుచున్నను ఏ దేశమునందు కూడ రష్యాకు పరోక్షముగ ప్రత్యక్షముగ ఆధిపత్యము కూడదని పశ్చిమ రాజ్యములు నిర్ణయించుకొనినవి. పశ్చిమ యూరపుకూటమిలో ఇటలీని కూడ చేర్చుటకు ప్రయత్నించుచున్నారు. అమెరికాకు, రష్యాకు ఇటలీ పట్టు ప్రదేశము. అదివరకే దాదాపు తెగిపోయిన ప్రపంచ శాంతి స్థాపనకు అగ్రరాజ్య సహకారము పూర్తిగ భగ్నమై, ప్రత్యక్షముగా విడిపోవుట జరుగక తప్పదు. ప్రపంచమంతయు, రెండు పక్షములుగ ఏర్పడగలదు. పశ్చిమ యూరపు రాజ్యములకు, రష్యాకు నాజీ జర్మనీ అడ్డుగయుండి ఉభయులకు శత్రువుగయున్నది. నాజీ జర్మనీ అంతరించుటతో వీరు ఎదురుబొదురుగ నిలువవలసివచ్చినది. ప్రజాప్రభుత్వమునకు, కమ్యూనిస్టు విధానమునకు సంఘర్షణ ఏర్పడినది. తమ సిద్ధాంతములను పురస్కరించుకొని ఉభయులు స్వాధిపత్య స్థాపనకు ప్రయత్నించుచున్నారు. వారి పథకముల నిర్మాణము దాని ననుసరించే యున్నది. వారికి ఒప్పందము కుదిరినప్పుడు నైతిక సూత్రమునది ఏదికూడ అడ్డు వచ్చుటలేదు. కాశ్మీర్ సమస్య విషయమున ఐక్యరాజ్య సమితి ప్రదర్శించుచున్న వైఖరే అందుకు నిదర్శనము. ఒక ప్రముఖ రచయిత వ్యాఖ్యానించినట్లు, ద్వితీయ సంగ్రామానంతరము శాంతి స్థాపన జరుగుట గాక, అసలు సంఘర్షణ సాగుతున్నది.

తిరువాన్కూరుకు మౌంట్‌బాటెన్ రాక

త్రివేండ్రం, మార్చి 21: భారత గవర్నరు జనరలు లార్డ్, వారి పరివార సమేతంగా నేటి సాయంకాలము 5.40 కు ప్రత్యేక విమానములో త్రివేండ్రం వచ్చిరి. [illegible] మహారాజు, ఇతర సంస్థానాధికారులు [illegible] విమానాశ్రయమునకు [illegible] తరువాత రాజభవనమునకు [illegible], పరివారమును [illegible] అతిథిగృహమునకు తీసుకొని పోయిరి.

ఈ [illegible] రాజభవనములో విందు చేసిరి. (ఆ. ప్రె.)

హైదరాబాద్ వ్యవహారాలు
సర్దార్ పటేల్‌తో మున్షీగారి చర్చలు

ఢిల్లీ, మార్చి, 21: హైదరాబాదులో ఇండియా ప్రభుత్వపు ఏజెంటు జనరల్ కే. ఎం. మున్షీగారు సర్దారు వల్లభాయి పటేలుగారితో ఢిల్లీలో మాట్లాడిరి.

నైజాము సంస్థానములో రజాకార్లు చేయుచున్న దుండగములను గూర్చి అధిక్షేపించుచు హైదరాబాదులోని వర్తక సంఘమువారు నైజామునకొక మహజరు దాఖలుచేసిరి. బాధ్యతాయుత ప్రజాప్రభుత్వమును ఏర్పాటు చేయుటవల్లనే పరిస్థితులు చక్కబడునని మనవిచేసిరి.

వర్తక సంఘమువారు మూడురోజుల నుండియు యీ సందర్భములో హర్తాళము జరిపిరి. అది నేడు ముగిసినది.

కృష్ణాజిల్లా మేజస్ట్రేటువద్దనుండి మదరాసు గవర్నమెంటుకు ఒక రిపోర్టు చేరినది. దానిలో యీ క్రిందిరీతిగా వ్రాయబడెను.

రజాకార్ల దుశ్చర్యలవల్ల దక్షిణ భారత దేశమునకు చాలా ముప్పు వాటిల్లునట్లుగా నున్నది మార్చి 2 తేదీన నైజామునరిహద్దుల వద్దనున్న కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలోని [illegible] అనే గ్రామమును నైజాము ప్రభుత్వపు పోలీసులు కొందరు దండెత్తివచ్చి స్త్రీలను పురుషులను కూడా 18 మందిని ఎత్తుకొనిపోయిరి. గ్రామంలోని చాలా దుకాణములను తెరుచుకపెట్టి పోయిరి ఇదంతా దరియాప్తు చేయగా తెలిసినది.

నిజాం ప్రభుత్వ ప్రకటనలు

హైదరాబాద్, మార్చి 20: ఔరంగాబాద్ జిల్లా మొండా గ్రామంలో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వాలంటీర్లు దోపిడీలు, ఖూనీలు, స్త్రీ బలాత్కారాలు జరిపినట్లు వార్త ఉపజడమని, సాయుధులైన బందిపోటు సంఘము ఒక ఇంట్లో జొరబడి ఇద్దరిని తుపాకులు కాల్చి, ఒక రైఫిల్ ఎత్తుకు పోయిరి. ఈ సంఘటనతో ఏ రాజకీయ, లేక మత కక్షకుగాని సంబంధము లేదని తెలిసినదని నిజాం ప్రభుత్వం నేడొక ప్రకటన చేసెను.

ఔరంగాబాదు సరిహద్దులో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ రజాకార్లు గత 8 నెల నుండి దాడులు చేయుచున్నట్లు, ప్రజలు భీతావహులై వలస పోవుచున్నట్లు వెలువడిన వార్త కూడా నిరాధారమైనది, మేజర్ [illegible] అనే వాని యాజమాన్యమున పారతంత్ర దళమునకు శిక్షణ ఇచ్చుటకుగాను 30 జీతాలు చేసిరని కూడ ఆ ప్రకటనలో ఉన్నది.

చైనా యుద్ధనిర్వహణ తంత్రంలో మార్పు

నాన్‌కింగ్, మార్చి 21: కడచిన 2 వారాలలోనూ చైనా ప్రభుత్వ యుద్ధనిర్వహణ తంత్రం పూర్తిగా మారిపోయింది. ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలైన, లియావోయంగ్, అన్షాన్, కీలకమార్గాలకు కేంద్రాలైన యింగ్‌కో, సిప్పింగ్, నగరాలు కమ్యూనిస్టుల వశమైన పిమ్మట, కిరిన్ నగరాన్ని ఏవిధమైన ప్రతిఘటన లేకుండా ప్రభుత్వసైన్యాలు తమంత తామే ఖాళీ చేయడం అందరికీ ఆశ్చర్యం కల్గించింది. మధ్య చైనా రాష్ట్రాల గవర్నర్లు నేడిక్కడ సమావేశమైనప్పుడు, వారిని ఉద్దేశించి జనరలిజిమో చాంగ్ కెయ్‌షేక్ మాట్లాడుతూ, ముందుగా మధ్య చైనాలో కమ్యూనిస్టులపై యుద్ధం సాగించి విజయం చేయాలని, యీ యుద్ధంలో విజయం పొందిన పిమ్మట మంచూరియా రంగానికి వెళ్లాలని అన్నారట.

యాంగ్‌ట్సీ నదిప్రాంతంలో పారిశ్రామిక ఉత్పత్తిని అభివృద్ధి పరచడానికి, చైనా ప్రధాని చాంగ్ చున్ ఒక ప్లాను తయారుచేశాడు. దీన్ని బట్టిచూస్తే మంచూరియాలో పరిశ్రమలను ప్రభుత్వం నీళ్ళు వదులుకొన్నదని స్పష్టమగుచున్నది.

యుద్ధవార్తల ప్రకటనపై పత్రికలమీద ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది. ఒక్క రక్షణమంత్రిగారు అందచేసే వార్తలు వినా వేరే వార్తలను ప్రకటించగూడదని ఉత్తర్వు జారీచేయబడింది.

పాటియాలా హోంగార్డుల బాధ్యత

పాటియాలా, మార్చి 21: "[illegible] ఆక్రమణ ప్రతిఘటనకే గాక, బందిపోటు దొంగలను, గూండా, ప్రతి గ్రామము ఒక దుర్భేద్యమైన కోటగా తయారవాలని నా అభిలాష," అని చెప్పి, సాలారా గ్రామాలలో క్రొత్తగా యేర్పాటు చేయబడిన హోంగార్డ్సు సమావేశంలో మాట్లాడుతూ పాటియాలా మహారాజా అన్నారు. ప్రతి కాయముకైన ప్రతిజ్ఞ యీ హోంగార్డ్సులో చేరాలని, సైనిక శిక్షణ అంతేకాదు ప్రతిజ్ఞ తీసుకోవాలని మహారాజా అన్నారు.

పాలస్తీనా పట్ల అమెరికా వైఖరి
బ్రిటిష్ ప్రభుత్వ విధానంగురించి ఊహాగానం

లండన్, మార్చి 21: పాలస్తీనా విభజనకు అమెరికా తన అంగీకారాన్ని ఉపసంహరించుకున్నది గనుక బ్రిటిష్ పార్లమెంటులోని అన్ని పార్టీలకు చెందిన సభ్యులు పాలస్తీనాపై బ్రిటిష్ ప్రభుత్వపు ప్రస్తుత వైఖరినిగూర్చి మంత్రివర్గంపై ప్రశ్నవర్షం కురిపించవచ్చునని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

పార్లమెంటులో అధిక సంఖ్యాకులు మే 16 తేదీతో పాలస్తీనాతో బ్రిటన్‌కు గల మాండేటుకి సంబంధం ముగిసిపోవాలనే కోరుతున్నారు. మే 16 తరువాత పాలస్తీనా పరిపాలనాబాధ్యత స్వీకరించేవారు లేకపోయినా సరే మనం వదలి [illegible] వారు [illegible]. బ్రిటిష ప్రజలలో కూడ అధిక సంఖ్యాకులు యిలాగే అనుకుంటున్నారు.

ఇతర విషయాలలో ఎంత భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ అన్ని పార్టీలవారూ, పాలస్తీనాపై అమెరికా ప్రదర్శించిన మార్పు వైఖరినీ, ఐక్యరాజ్య సమితివారి నిర్దాక్షిణ్య విధానమునూ, తీవ్రంగా ఖండిస్తున్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు కూడా పాలస్తీనాతో యిప్పుడు తెగతెంపులు చేసుకుందాము అని వున్నది. బ్రిటిష సివిల్ సర్వీసులోని ఉద్యోగాలను ఫాసిస్టులకూ కమ్యూనిస్టులకూ యివ్వకూడదన్న ప్రతిపాదనపై వచ్చే సోమవారం 90 నిమిషాలచర్చకు అవకాశమియ్యబడింది. వ్యక్తిగత హక్కులకిది భంగం కలిగిస్తుందని ఆ సభ్యులకు ఈ అంశము ప్రజాస్వామిక సూత్రాలకనుగుణంగానే అమలు జరపబడుతుందని ప్రభుత్వం హామీయిస్తుందట. ఈ అంశం కమ్యూనిస్టులకుతప్ప అందరికీ తృప్తికరంగానే వున్నదట.

పాలస్తీనా విభజన విరమించుటకు అమెరికా ప్రభుత్వ కారణములు

లాక్‌సక్సెస్, మార్చి 21: పాలస్తీనా రాజ్య విభజన చేసేటయెడల అరబ్ పోరాటము సంభవించును. అట్టి పోరాటమును శాంతింపజేయుట దుస్తరము. రాజకీయ సంక్షోభము లేకుండా ప్రజలకు శాంతిని చేకూర్చేతప్ప పోరాటమును శాంతింపజేయజాలము. మే 15 తేదీన బ్రిటిష సేనలు అచటినుండి తొలగిపోయినతోడనే వారి స్థానే సైనికాధికారమును అచట చెలాయించగల మరొక ప్రభుత్వము సిద్ధముగా లేదు. ఈ కారణములవల్ల పాలస్తీనా రాజ్యమును యిప్పుడు విభాగము చేయతగినట్టయుక్తము కాదు. ఇందువల్ల మే నెల 15 తేదీ తరువాత ఎటువంటి సంక్షోభము పోరాటం లేకుండా శాంతిని కాపాడగలుగుటకై విభజన ప్రయత్నం విరమించవలసి యున్నది అని [illegible] అమెరికా ప్రెసిడెంటు ట్రూమను సూచించిరి. [illegible] అమెరికా విదేశాంగ కార్యదర్శి జార్జి మార్షలు నేడు తెలియజేసెను.

పాలస్తీనా రాజ్యవిభజన జరుగవలెనని ఐక్యరాజ్య సమితి నిర్ణయించెను. ఈవిభజన జరుగనక్కరలేదని నిర్ణయముకూడా తిరిగి ఐక్యరాజ్య సమితి చేయవలసియున్నది కనుక యీవిషయములో అమెరికా స్వతంత్రించి వినియోగము చేయదు. ఐక్యరాజ్యసమితి ద్వారా చేయును అని మార్షలుగారు చెప్పిరి.

రష్యా-ఇంగ్లాండు ఒడంబడిక ఉల్లంఘన

మాస్కో, మార్చి 21: రష్యా-ఇంగ్లాండులు వ్రాసికొన్న ఒడంబడిక లోని 7 వ నిబంధన ప్రకారముగా ఒకరికి ఇంకొకరు ప్రతికూలంగా ఇతర రాజ్యాల కూటం ఏర్పరచరాదు. కాని యిప్పుడు యూరోపా ఖండ పశ్చిమ రాజ్యములన్నియు ఒక కూటంగా రష్యాకు ప్రతికూలంగా ఏర్పడినవి. కనుక రష్యా-ఇంగ్లాండు ఒడంబడిక లోని 7 వ నిబంధనను ఇంగ్లాండు ఉల్లంఘించినట్లువున్నది. అని నేడు రష్యాలోని ఇజ్వెస్టియా పత్రిక వ్రాసినది. [illegible] బ్రిటిష్ పార్లమెంటులో [illegible] ఒక సభ్యుడు [illegible] ప్రశ్న వేసెను.

ఇతర రాజ్యాల కూటములలో రష్యాగాని ఇంగ్లండుగాని చేర్చబడరాదని ఒడంబడికలోని 5 వ నిబంధనలో కలదు కాని యీ నిబంధనను రష్యా ఉల్లంఘించుచున్నదని రష్యాకు బ్రిటిష ప్రభుత్వము సూచించెనా?

ఈ ప్రశ్ననుగూర్చి ఇజ్వెస్టియా పత్రిక వ్రాయుచు, [illegible] బ్రిటిష పార్లమెంటులో వేయబడెను అని విమర్శించెను.

పరిశ్రమలపై [illegible]
ప్రభుత్వ వైఖరి వివరణ
అసెంబ్లీ విమర్శలకు మంత్రి సమాధానం

చెన్నరాష్ట్ర అసెంబ్లీ తిరిగి సోమవారం స్పీకరు శివషణ్ముగంపిళ్లైగారి అధ్యక్షతను సమావేశమైనపుడు పరిశ్రమలశాఖ డిమాండ్‌పై చర్చ కొనసాగింది.

ప్రతికూలపక్ష నాయకుడు, ఇస్మాయిల్‌గారు పరిశ్రమలశాఖ డిమాండులో కోతను బలపరుస్తు, చెన్నరాష్ట్రమునందు పరిశ్రమల అభివృద్ధిచేయుటకు ఖనిజ సంపదనుగూర్చి పరిశోధన చేయించాలనియు, ద. ఆర్కాటులో బొగ్గుగనులు కలవనియు, అవి త్రవ్వించినచో 1,000 కోట్ల రూపాయల రాగలదనియు చెప్పిరి. ప్రభుత్వంవారు [illegible] సహించలేదనియు, రూ 5,88,000 పరిశోధనలకు చాలదనియు చెప్పిరి. అభ్రకం పరిశుభ్రమయింది యీరాష్ట్రంలో లభించును. దానికనుగుణం పోటీలేనంత ఎక్కువ ఎగుమతియగుటకు తగుసహాయం చేయాలి. పెద్దపరిశ్రమలనే ప్రభుత్వంవారు వశం చేసుకొనదలచిరి పరిశ్రమలు ఏ కొద్దిమందిచేతిలోనో యుండకూడదు. అందరికీ ఉపయోగపడేటట్లుండాలి. చేనేత పరిశ్రమ రూ14,88,000 ఖర్చుచేయుచున్నారు. కాని [illegible] పరిశ్రమకు తగినంత ఖర్చు చేయలేదు. పరిశ్రమల విచారణ సంఘ నివేదిక వెలువడేంతవరకు దాన్ని విమర్శింపరాదనిరి. పరిశ్రమలందు మనరాష్ట్రం వెనుకబడవలసిన అవసరంలేదని చెప్పిరి.

పి. వెంకటేశంగారు, ఎలక్ట్రిక్ పరిశ్రమ ప్రభుత్వంవారు తీసుకుంటారని [illegible] ప్రకటించేవరికి, ఒక కంపెనీ వాటాల ధర తగ్గిపోతున్నది. కనుక కేంద్రప్రభుత్వంవారి విధానము ననుసరించి ప్రభుత్వం వారి విధానం నిర్ణయించాలి. రేడియో ఇంజనీరింగు కంపెనీ వాటాలు ప్రభుత్వంవారు కొన్ని కొన్నందున, నష్టం వస్తుండగా, తామే తీసుకొనిరి. ఆంధ్ర పేపరుమిల్లు అనేకసార్లు దివాలాతీయగా, యిప్పుడు ప్రభుత్వంవారు తీసుకోవడం ఎందుకని? ప్రభుత్వానికి నిపుణులు లెక్కలేదనుచున్నారు. అదీ నష్టమనుకును. ప్రభుత్వోద్యోగులు జీతం చూసుకుంటారు గాని వ్యాపారం వృద్ధి చేయలేరు, కనుక ప్రయివేటు వ్యాపారస్తులనే ప్రభుత్వంవారు ప్రోత్సాహించాలి, కాని తాము తీసుకోరాదు ఇండస్ట్రియల్ నిధిసంఘం ఎపుడు స్థాపిస్తారో చెప్పాలి. పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చేయుట యిపుడు కష్టం కనుక గృహపరిశ్రమలను అవకాశమున్నచోట్లల్ల ప్రభుత్వంవారు అభివృద్ధి చేయాలి ప్రభుత్వంవారు ఎలక్ట్రిక్ పరిశ్రమ తీసుకొన్నపుడు సర్ హెన్రీ హోవర్డ్ వంటి నిపుణుని నియమించాలి. కలప చెడిపోకుండా రక్షించే "[illegible]" మందును ప్రభుత్వంవారే తయారుచేయవలెననిరి. కార్మికతగాదాలు తరచుగా జరుగడంవల్ల ఉత్పత్తి తగ్గిపోతున్నదనియు చెప్పిరి. తప్పంతా యజమానులపైనే లేదు, కార్మికులుగూడ సరిగా పనిచేయాలి. పాశ్చాత్య దేశాలలో కార్మికులు ఐదారెట్లు అధికంగా పనిచేసి జీతనాలు పుచ్చుకుంటారు. మనవారు జీతనాలడుగుతారు గాని పని బాగా చేయలేరనిరి.

వి. వెంకటేశ్వర్లుగారు, కోత బలపరుస్తు, పరిశ్రమలను ప్రభుత్వంవారు తీసుకున్నంతమాత్రాన చాలదు పనివారికి ఎక్కువ జీతాలిచ్చి ప్రజలకు వస్తువులు చవుకగ దొరికేటట్లు చూడాలి. జౌళి పారిశ్రామికులు యుద్ధసమయంలో కోట్లు ఆర్జించిరి. కాని పనివారికేమి సౌకర్యాలు యివ్వరు. ప్రభుత్వం నియమించిన పరిష్కర్త నిర్ణయం అమలు జరుపుటకు, పనివారిని తగ్గించేస్తున్నారు. ప్రభుత్వంవారు కార్మికులకు తగిన హామీ యివ్వాలి. లేదా [illegible] యివ్వకుండా మిల్లులన్నీ ప్రభుత్వంవారు తీసుకోవాలి. ఆంధ్ర పేపరుమిల్లు ప్రభుత్వంవారు తీసుకుంటే, [illegible] నిపుణులను నియమించగలరు. [illegible] ఫ్యాక్టరీ బిల్లు యిప్పటికింకా గవర్నరు అనుమతి పొందలేదు. రాజన్‌గారు కార్మికమంత్రిగ చెప్పినట్లు చేయలేకపోయిరి. ప్రభుత్వం పరిశ్రమల యజమానుల కనుకూలంగా ప్రవర్తిస్తున్నారు.

కంబస్వామిపిళ్లైగారు [illegible] పరిశ్రమ అభివృద్ధి చేయుటకు [illegible] సూచించుచున్నారు.

మంత్రి. సీతారామరెడ్డి గారు [illegible] చెప్పుచు, పరిశ్రమలను ప్రభుత్వం తీసుకొనుటనుగూర్చి, [illegible] అవసరం [illegible], [illegible] పరిశ్రమలను ప్రభుత్వం తీసుకోవలసిన దిక్కా, అన్నీ కావనిరి. ప్రస్తుతం పెట్టుబడి రానటువంటి సందర్భము [illegible] పరిశ్రమలు [illegible] ఇండియా ప్రభుత్వంవారు [illegible] భావించుచున్నారు. ఒక తరగతివారు యజమానులుగను జాడని నష్టపెట్టి తాము లాభంపొందదలంచి చేయుటకే, పరిశ్రమలు ప్రభుత్వపరం చేసుకుంటున్నారని వెంకటేశ్వర్లుగారు తెలుసుకోవచ్చు. [illegible] పరిశ్రమలు ఇంగ్లాండులో గూడ ప్రభుత్వవశం కాలేదు మనరాష్ట్రంలో ఇంతత్వరగా అవసరము గదు. ఇండియా అంతా ఒకేమారు యీమార్పు జరగాలి.

గృహపరిశ్రమలలో యీరాష్ట్రం మొదటిది పెద్దది చేనేతపరిశ్రమ దానికి చేయవలసిన సహాయం అంతా ప్రభుత్వం వారు సహకారశాఖద్వారా చేయుచున్నారు. 3 సంవత్సరాలు సహకారశాఖ క్రింద నున్నవి [illegible] అగుచున్నది. విదేశాలకు ఎగుమతి సౌకర్యాలు లభించుచున్నవి. ఆస్ట్రేలియాకు గూడ పంపే ఏర్పాటు చేయుచున్నాము. విద్యుచ్ఛక్తి సరఫరా అయినంతవరకు గృహపరిశ్రమకు అందజేతుము. మదరాసులో గడియారాల ఫ్యాక్టరీ స్థాపించదలచితిమి. [illegible] యంత్రసామగ్రి లభించుట కష్టంగా నుండి. గృహపరిశ్రమలకు ప్రత్యేకంగా నొక డిప్యూటి డైరక్టరు గలడు ప్రత్యేకం డైరక్టరుని నియమించవలసినంత పనిలేదు. క్రొత్త పరిశ్రమలు స్థాపించుటకు పెట్టుబడులు పుచ్చుకున్నవారందరికి త్వరగ ప్రారంభించమని హెచ్చరించితిమి. కావలసిన సహాయం ఇవ్వడంలో చెప్పమని డైరక్టరు వ్రాసెను.

పరిశ్రమల నిధి కార్పొరేషను స్థాపించుట ఆలస్యమగుటనిజమే ప్లానింగు కమిటీ సిఫార్సు ప్రకారం బడ్జెటులో అవకాశం ఏర్పరిచితిమి. కేంద్ర ప్రభుత్వంవారు పెట్టుబడి యివ్వగానే 49% వంతు పెట్టుబడి ప్రజలవద్ద వసూలు చేయ ప్రయత్నించెదము. అది ఏడాదిలో వసూలు చేయగలమని, వెంకటేశంగారు కూడా ఒప్పుకొనరని నమ్ముచున్నాను, ఎక్కువే వసూలు కాగలవు. ఇందుగూర్చి బ్యాంకర్లు, భీమా కంపెనీల పెద్దలు మున్నగువారి సభ చేయుదుము.

భూగర్భ పరిశోధన చేయించుట గూర్చి రెండేండ్లనుండి కృషిచేస్తున్నాము. కేంద్రప్రభుత్వంవారు సిబ్బందిని పంపుతామన్నారు, ముఖ్యంగా దక్షిణమండలాలలో ఖనిజసంపదగూర్చి సర్వేచేయిస్తామని [illegible] మంత్రిగారు ఇటీవల తెలిపిరి వారి సిబ్బందికొరకు ఎదురుచూస్తున్నాము. వారికి యంత్రసామగ్రి లోటుగానుంది. అదే కష్టంవచ్చుటకు ఏండ్లు పట్టును.

ఉక్కు సంపదగూర్చి చాల చిక్కులుగలవు. కొంచెం [illegible] సామగ్రిగూడ పంచమని కేంద్రప్రభుత్వంవారే చెప్పిరి. [illegible] సరిసమానంగా పంచుతున్నాం ఎక్కువ తెప్పించుటకు ప్రయత్నించెదము.

ఆంధ్ర పేపరుమిల్లుగూర్చి ప్రభుత్వం వారు చాల శ్రద్ధగ పరిశీలించి, యంత్రాలు పరిశీలించి, అది లాభకరంగ నిర్వహించగలమని నమ్మకం కలిగింది కనుక తీసుకోదలచితిమి.

వెంకటేశం: ఐ. సి. ఎస్. కార్యదర్శులు, డైరక్టరులు పరిశీలించిన చాలదు, కాగితపరిశ్రమ నిపుణులు పరిశీలించిరా?

మంత్రిగారు: లాభకరంగా నిర్వహింపగలమని ధైర్యంగా చెప్పగలను. దాన్ని ప్రభుత్వం తీసుకోవాలని ఆంధ్రులంతా కోరుచున్నారు.

గుంటూరులో సిగరెట్టు ఫ్యాక్టరీ స్థాపించ పెట్టుబడిదారులు తలపెట్టినచో ప్రభుత్వం వారు సహాయం చేయగలరు. కార్మికులను యజమానులు హింసించకుండా కంపెనీ యజమానులు తప్పులెక్కలు వ్రాయకుండ తగుశ్రద్ధ వహింతురు. కార్మికులకు కష్టం లేకుండా ప్రజలకు కష్టంలేకుండా పరిశ్రమలు నిర్వహించవలెననియే ప్రభుత్వం వారు తలంచుచున్నారు. ఉద్యోగాలన్నీ పబ్లికుసర్వీసు కమిషనుద్వారానే నియమించెదమనిరి.

మజీదుగారు కోతప్రతిపాదన ఉపసంహరించుకొనిరి. పరిశ్రమల డిమాండు అంగీకరించబడెను. సభవారు [illegible] లేచిరి.

కొల్హాపూరు సంస్థానం
పరిపాలనాధికారి నాసిక్ కలెక్టరు

కొల్హాపూరు, మార్చి 22: నాసిక్ జిల్లా కలెక్టరు వి. నంజప్పగారు కొల్హాపూరు సంస్థాన పరిపాలనాధికారిగా నియమింపబడినట్లు తెలియుచున్నది. నంజప్పగారు రేపుదయం అధికారం స్వీకరించెదరు. నేటిసాయంకాలము మోటారుకారులో ఇచటికి వచ్చెదరు. కొల్హాపూరు మహారాజుగారు నేటిసాయంకాలము ఇచటికి బొంబాయినుండి వచ్చెదరు.

కొల్హాపూరులో ప్రజాపరిషత్తు మంత్రివర్గమును తీసివేసినందుకై కొల్హాపూరు [illegible] మూసివేయబడెను. ఇచటి ప్రజాపరిషత్తు [illegible] మాధవరావు, [illegible] అధ్యక్షతన [illegible] బందోబస్తు చేయబడెను.

ఐరావతిలో గాంధీజీ అస్థి నిమజ్జనం

రంగూన్, మార్చి 21: బర్మాప్రధాని థాకిన్‌నూ గాంధీ మహాత్ముని చితాభస్మమును ఇవాళ ప్రొద్దున ఐరావతీ నదిలో కలిపారు. [illegible] నావనుంచి చితాభస్మ ఘటమును నది మధ్యకు ఊరేగింపుగా తీసుకొని వెళ్ళారు. అస్థి నిమజ్జనం జరిగిన తరువాత ప్రేక్షకులు నదిమీద భక్తిపూర్వకంగా పూలు విసిరారు.

అంతరధినివేశ సమావేశం
కేంద్ర శాసనసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మార్చి 22: అధినివేశ శాసనసభలో నేడు భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు జస్వంత్ రాయ్ కపూర్‌గారు వేసిన ఒక ప్రశ్నకు ఇలా సమాధానం ఇచ్చారు:— "తూర్పు బెంగాలునుంచి పశ్చిమ బెంగాలుకు అనేకమంది హిందువులు వలస వస్తున్నారని ప్రభుత్వానికి తెలుసును. పెద్ద ఎత్తున జనాభాను [illegible] చేయడం వాంఛనీయం కాదని ప్రభుత్వం అభిప్రాయ పడుతోంది తూర్పు బెంగాలులో హిందువుల స్థితిగతులు త్వరలో బాగుపడగలవనీ, వృత్తి వ్యాపారాలు యథాప్రకారం సాగించుకోడానికి స్వేచ్ఛ లభిస్తుందనీ ఆశిస్తున్నాము.

మార్చి 19 న ఇండియా పాకిస్తాన్ ప్రధాన మంత్రులు ఢిల్లీలో సమావేశమై త్వరలోనే ఒక అంతరధినివేశ ప్రభుత్వప్రతినిధుల సమావేశం జరపవలెనని నిర్ణయించారు. ఈ అంతరధినివేశ సమావేశంలో బెంగాలులోని అల్పసంఖ్యాకుల విషయమేగాకుండా ఉభయ అధినివేశాలకు సంబంధించిన మిగతా విషయాల గురించికూడా చర్చించడం జరుగుతుంది. ఈ సమావేశాన్ని కలకత్తాలో జరపవలెనని ఆలోచిస్తున్నాము. సమావేశానికి ఉభయ అధినివేశాల మంత్రులు, తూర్పు పశ్చిమబెంగాలుల ప్రధానమంత్రులు హాజరౌతారు తమ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రీయ కాందిశీక పునరుద్ధరణ సంఘాన్ని స్థాపించవలసిందని పశ్చిమ బెంగాలు ప్రభుత్వాన్ని కోరడం అయినది. కేంద్రప్రభుత్వ పునరుద్ధరణ సంఘానికి చేదోడుగా ఈసంఘం పనిచేస్తుంది. తూర్పు పాకిస్తాన్‌నుంచివచ్చే కాందిశీకులకు పశ్చిమపాకిస్తాన్‌నుంచి వచ్చే కాందిశీకులకు సమానంగా సహాయం చేయబడుతుంది."

1948 ఫిబ్రవరి 11 న తూర్పు బెంగాలులో [illegible] గ్రామంలో ముస్లిములు 500 హిందూ గృహాలను తగలబెట్టారని పత్రికలలో వచ్చిన వార్తను ప్రభుత్వం చూసిందా అని కపూరుగారు ప్రశ్నించగా చూసిందని ప్రధాని సమాధానం ఇచ్చారు. దేశబంధు గుప్తగారు వేసిన ఒక ప్రశ్నకు కాందిశీక శాఖా మంత్రి కే. సి. నియోగి ఇలా జవాబు చెప్పాడు:

స్వస్థలాలకు తిరిగి వెళ్లిన కొంతమంది ముస్లిం శరణార్థులకు ఆస్తులు వాపసు ఇవ్వడానికి పాకిస్తాన్ అధికారులు ఇబ్బంది పెట్టారని తెలియవచ్చింది. పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లగోరుతున్న శరణార్థులకు ఆస్తులు వాపసు ఇప్పించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోదలిచిందీ వెల్లడించవలసిందన్న ప్రశ్నకు నేను ఇప్పుడు సమాధానం చెప్పలేను. ఈ విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మాత్రమే చెప్పగలను.

పశ్చిమ పంజాబు ప్రభుత్వం ఈ విషయంలో అనుసరించదలచిన విధానాన్ని గురించి, ఆ రాష్ట్రం గవర్నరు మార్చి 20 న ఉత్తర. పాకిస్తాన్ వాణిజ్య మండలిలో ఒక ప్రకటన చేశాడు. భారత ప్రభుత్వం తన విధానాన్ని నిర్ణయించుకునే టప్పుడు ఈ ప్రకటనను తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటుంది.

హిందూ శరణార్థులను పాకిస్తాన్‌లోకి తిరిగి రానివ్వక పోయినా, ఇండియా ముస్లిములను చేరదీస్తుందా అని కామత్‌గారు వేసిన ప్రశ్నకు పండిట్ నెహ్రూ ఇలా సమాధానం ఇచ్చారు:— "పాకిస్తాన ప్రభుత్వం ఏమిచేసినా ఏమిచేయకపోయినా, ఇండియా ప్రభుత్వం మాత్రం గాంధీకి [illegible] నిర్వచించబడిన విధానానికే అంటిపెట్టుకొని ఉంటుంది."

ఆచార్య ఎన్. జి. రంగాగారు వేసిన ఒక ప్రశ్నకు ఈ సమాధానం లిఖితంగా ఇవ్వబడింది:— "తూర్పు కోస్తాలో ప్రైవేటు నౌకా కంపెనీల రవాణా వ్యాపారం వస్తున్నది ప్రైవేటు కంపెనీలకు సర్వవిధాల ప్రోత్సాహం ఇవ్వబడుతుంది; కాని స్వయంగా ఒక నౌకా వ్యాపారసంస్థ నెలకొల్పాలని మాత్రం ప్రభుత్వానికి ప్రస్తుతం లేదు."

సేఠ్ గోవిందదాస్‌గారి ప్రశ్నకు ఈ ప్రత్యుత్తరం ఇవ్వబడింది:— "ఇండియా ప్రభుత్వం ఇక నూతన ముద్రాశాలను నెలకొల్పాలని యోచిస్తున్నది. ఈ పథకం క్రింద 79 లక్షలు ఖర్చు అవుతుంది. ఇందులో యంత్రములకు పరికరాలకు అయ్యే ఖర్చు 33 లక్షలవుతుంది." [illegible] విచారించడానికి ఒక ప్రత్యేక [illegible] సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కార్మిక శాఖామంత్రి జగ్జీవన్‌రామ్ అన్నారు.

మార్చి 23 వ తేదీనుంచి కర్నూలు, నంద్యాల, అనంతపురములలో [illegible] తీసివేస్తు ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

గాడ్గిల్ ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

పించబడినవి గాడ్గిల్ గారు, ఉపన్యాసానికి ముందుగా, భారతజాతీయపతాకాన్ని ప్రతిష్ఠించారు. గాంధీమహాత్ముడు ఉపయోగించిన కొన్ని వస్తువులను ప్రదర్శనకై పెట్టిన 'గాంధీమందిర్'కూ అఖిల ఆసియా వైజ్ఞానిక మహాసభను జరపటానికై నిర్మించబడిన 'ఎన్ యట్ సేన్' హాల్ కూ, గాడ్గిల్ గారు ప్రారంభోత్సవం జరిపారు.

రంగాగారి ఉద్బోధ

ఈ ప్రారంభోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆచార్య రంగాగారు ఈ క్రింది విధంగా మాట్లాడారు:

"ప్రపంచంలో శాంతిని కాపాడాలంటే, పరస్పరగ్రహణమే ఒక్కటే సాధనం. ఈ సాధనం తెలుసుకోవాలంటే, అటంబాంబుకవలెనే రహస్య సూత్రాన్ని సేకరించవలసిన అవసరంలేదు. యథార్థమైన ప్రజా స్వామ్యాలను నిర్మించదలుచుకున్న దేశాలన్నీ, ఈ సాధనాన్నే ఉపయోగించవలసి వుంటుంది.

ప్రస్తుతం ప్రపంచశాంతి భగ్నమయే పరిస్థితులు దాపురిస్తున్నవి. దీనిని నివారించాలంటే అమెరికా, బ్రిటన్లు, కేవలం రష్యానే నింద చేయటం మానివేసి, తమ సామ్రాజ్యవాదాలను కూడా వదులుకోవలసి వుంటుంది. ఈ యుద్ధంలో తమను కూడా ఇరికించటానికి చేసే ప్రయత్నాలన్నిటినీ ఆసియాదేశాలు ప్రతిఘటించి, మానవులంతా సోదరులే అన్న తమ ఆశయానికి అనుగుణంగా నడవాలి.

బొంబాయి రాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షుడు ఎస్. కె. పాటిల్ ఈ క్రింది విధంగా మాట్లాడాడు:

"ఆటంబాంబు భయం ప్రపంచంలో లేకుండా చేయాలంటే వివిధ జాతులమధ్య సద్భావం ఏర్పర్చటం ఆవశ్యకరం. దీనిని చేకూర్చటానికి ఆసియా యువజనులు కృషి చేయాలి. ప్రపంచ ప్రజల్లో ఈ స్నేహసద్భావాలు వున్నప్పుడే శాంతి, సౌఖ్యాలు వుండగలవు. ఈ స్నేహ సద్భావాలను ద్విగుణీకృతం చేయటానికే ఈ సమావేశం ఏర్పరచబడినది."

ఈ సమావేశం జయప్రదం కావాలని కోరుతూ; పండిత నెహ్రూ, డా॥ రాజేంద్రప్రసాద్, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, అస్సాం గవర్నరు మొదలైనవారు సందేశాలను పంపారు.

సోషలిస్టుపార్టీ విజ్ఞప్తి

(1-వ పేజీ తరువాయి)

మధ్య సంబంధములుండు బ్రిటిష్ సంప్రదాయమును ఇండియా ప్రభుత్వమువారు విడనాడవలెను (4) అధికార ముప్రజల హస్తములో నిక్షిప్తమయున్న నూతనరాష్ట్రీ నిర్మాణము. (5) ఇప్పుడేర్పరచబడుచున్న తాత్కాలిక ప్రభుత్వములలో ప్రజాప్రతినిధులు తప్ప మరెవ్వరు నుండరాదు. జాగీర్దారులను, సంస్థానాధీశులను మినహాయింపవలెను. (6) త్వరలో వయోజన వోటింగు హక్కు ఆధారముచేసికొని జనరల్ ఎలెక్షన్లు జరుపవలెను. (7) సంఘము లేర్పరుచుకొను స్వాతంత్ర్యము, సంఘటించు స్వాతంత్ర్యము.

నిరంకుశత్వమును నిర్మూలించుటకు సంస్థాన ప్రజలు గావించుచున్న ప్రయత్నములకు సంపూర్ణముగా తోడ్పడ సభవారు వాగ్దానము గావించిరి. దేశము త్వరలో రాజకీయముగాను, ఆర్థికముగాను, పరిపాలన విషయములోను ఏకముగునను దృఢ నమ్మకమును సభవారు వెలిబుచ్చి, ఈ లక్ష్యసిద్ధికై సోషలిస్టుపార్టీ కృషిచేయుననిరి.

పార్టీ ఆశయములనుగూర్చి జయప్రకాశ్ ప్రసంగము

ప్రజలకు నిజమయినసేవ చేయుటకే సోషలిస్టులు కాంగ్రెసుపార్టీనుండి వైదొలగుచున్నారుగాని, ప్రజల సుహృద్భావమును, వోట్లాటను స్వప్రయోజనములకై ఉపయోగించుకొనుటకు గాదని సభాసమాప్తి సమయమున నుపన్యసించుచు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు ప్రకటించిరి.

దేశమునందలి కోటాను కోట్ల కష్టజీవులకు న్యాయము జరుగు సోషలిస్టు ప్రజాపత్తాక వ్యవస్థ స్థాపనమునకై తాము కృషి చేయుదురని, ఇప్పుడు కొద్దిమంది మహా సంపన్నులుగాను, కోటానుకోట్ల ప్రజలు మహా బీదలుగాను న్నారని జయప్రకాశ్ గారు చెప్పుచు ఈ జన బాహుళ్యము యొక్క కష్టములను తొలగింప తాము కృషిచేయుదురనిరి.

ఈ సాంఘిక, ఆర్థిక అసరతులను తొలగించు విషయమున నేటి కాంగ్రెస్ ప్రభుత్వముల, కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రీయ ప్రభుత్వములు రేమియూ చేయలేదని, ఇప్పటికి గూడా వారు స్వార్థపరుల మాట వినుచున్నారని ఆయనచెప్పుచు యిట్లనెను: 'కాంగ్రెసులోనుండి కాంగ్రెసువారి సేవను చేయకుండుటకు సోషలిస్టులు నిర్ణయించుకొనిరి. వేలాది భారతీయులు త్యాగ

నూతైన నిర్మితమైన కాంగ్రెస్ శుభ్రకీర్తికి కళంకము తెచ్చుచున్న స్వార్థపరుల బంధములనుండి విముక్తముసటకుగాను సోషలిస్టులు ఈ నిర్ణయముచేసికొనిరి. ఇప్పుడు స్వాతంత్ర్యము లభించియుండుటచే కాంగ్రెసు ప్రజల నిజమైనసేవకులతో కూడిన సంస్థగా నుండవలెనని ఆఖరు రోజువరకు గాంధిమహాత్ముడు చెప్పుచుండెను. కాని బాధ్యతగల కాంగ్రెసువాదులు నేటికీ కాంగ్రెసు పేరుచెప్పుకొని లాభపడప్రయత్నించుట నాకు ఆశ్చర్యము కలిగించుచున్నది. ప్రజాసేవచేయు గోరెడు వల, సామాన్యప్రజల క్షేమలాభములకై సర్వదా నడుముకట్టియున్న సోషలిస్టులు యిక మీద ఆ సంస్థలోనుండ వీలులేదు. ప్రజలు సోషలిస్టు పతాకక్రిందచేరి, ముందు నిర్వర్తింపవలసిన,కర్తవ్యములలో అనగా సోషలిస్టు పద్ధతుల ననుసరించి స్వతంత్ర భారతమును నిర్మించు కర్తవ్యములలో సంపూర్ణముగా తోడ్పడవలెనని కోరుచున్నాను.

కార్యకర్తల ఎన్నిక

సభవారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నెన్నుకొనిరి. డా॥ కె. బి. మీనన్, ఎన్. జి. గోరే, శ్రీ సురేశ్ దేశ్, ప్రేమభాసిన్ గార్లను సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకొనిరి. కార్యవర్గమునందలి 20 మంది సభ్యులలో శ్రీ పురుషోత్తందాసు త్రికందాస్, డా॥ రాంమనోహర్ లోహియా, శ్రీమతి కమలాదేవి, అచ్యుత పట్వర్ధన్, యూసుఫ్ మెహరాలీ, ఆచార్య నరేంద్రదేవ్, శ్రీమతి అరుణా అసఫాలీ, శిలనాథ బెనర్జీ, మొయినుద్దీన్ హారిస్, మున్షి అహమ్మద్ దీన్, అశోక్ మెహతా గారలు కలరు. పాకిస్తాను ప్రాంతములయందలి సోషలిస్టులు స్వతంత్రపార్టీ యేర్పరచుకొను స్వాతంత్ర్యమును సభవారొసంగిరి.

అ. ప్రె.

రెండు విరుద్ధ కూటాలుగా యూరప్ రాజ్యాల విభజన

తూర్పుదేశాల వైరస్యాప్రాబల్యం

లండన్, మార్చి 21: యూరప్ రాజ్యాలు చూస్తూచూస్తూ ఉండగా రెండు పరస్పర విరుద్ధములైన కూటములకింద విభక్తమైపోయినవి; మాస్కోలో కొంది రోజులలో ఫిన్లాండు ఒడంబడిక పూర్తికాగానే తూర్పురాజ్యాల కూటమికి ఒక అంతిమ స్వరూపం యివ్వడానికి ప్రయత్నాలు జరుగుతవని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఫిన్లాండ్ ప్రధాన మంత్రి మానో పెక్కలా నాయకత్వాన మాస్కోకు ఒక రాయబారవర్గం ఫిన్లాండు నుంచి ఇవాళ బయలుదేరింది. పరస్పర సైనిక సహాయ ఒడంబడిక విషయమై పెక్కలా ఇవాళ రష్యా ప్రతినిధులతో చర్చలు ప్రారంభిస్తాడు.

రష్యాపొరుగున ఉన్న రాజ్యాలలో దానితో ఇంతవరకు పరస్పర సహాయ ఒడంబడిక చేసుకోని దేశం ఫిన్లాండు ఒక్కటే.

తూర్పు యూరపులో ఇప్పుడు కమ్యూనిస్టు ప్రభుత్వంలేని రాజ్యంలేదు.

యుగోస్లావియా, పోలెండు, బల్గేరియా, హంగరీ, రుమేనియా, జెకోస్లావాకియా, ఆల్బేనియాలలో కమ్యూనిస్టు పార్టీకి 60 లక్షలమంది సభ్యులకు ఉన్నారని మాస్కో ప్రకటిస్తోంది. యుద్ధానికిపూర్వం, కమ్యూనిస్టుపార్టీకి ఈ దేశాలన్నిటిలోనూ కలిసి 1 లక్ష 60 వేల కన్న బలంలేదు. ఈ 7 కమ్యూనిస్టుదేశాలలోనూ దాదాపు 9 కోట్ల జనభా వున్నారు. పార్టీ సిద్ధాంతాలమీదనూ, కార్యక్రమంమీదనూ అచంచలమైన విశ్వాసం ఉన్నవారినే పార్టీలో సభ్యులుగా తీసుకుంటున్నారు. నమ్మకస్తులు కానివారిని ఎప్పటికప్పుడు పార్టీలోంచి ఏరి పారేస్తున్నారు. పోతే, రెండోవిషయం. పైన చెప్పిన ఈ 7 కమ్యూనిస్టుదేశాల జనాభాలోనూ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కానివారందరూ కమ్యూనిస్టు విరోధులే ననుకోడం పొరపాటు. వేరేనాయకులు లేకపోవడంవల్లనైతేనేమి, భయంవల్లనైతేనేమి కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కానివారుకూడా, చాలవరకు అందరూ, కమ్యూనిస్టు ప్రభుత్వాలమీద సానుభూతికలవారుగా తయారయినారు. పశ్చిమయూరప్ లో ఇటలీ, ఫ్రాన్సు కమ్యూనిస్టుపార్టీలు బాగా అభివృద్ధిలోకి వచ్చినవి. ఇటలీలో కమ్యూనిస్టుపార్టీకి ఇప్పుడు 22 లక్షల 83 వేలమంది సభ్యులు ఉన్నారు. 1939 లో 15 వేలమంది మాత్రమే ఉండేవారు. ఫ్రాన్సులో, కమ్యూనిస్టులసంఖ్య యుద్ధానికి పూర్వం 3 లక్షలు ఉన్నది ఇప్పుడు 10 లక్షలకు పెరిగిపోయింది. ఇక దూరప్రాచ్యంలో చైనావిషయం చూద్దాం. ఇక్కడ 6 లక్షలనుంచీ, పార్టీ బలం, కొలదిమాసాలలో 27 లక్షలకు పెరిగిపోయిందని మాస్కో ప్రకటించింది. కొరియాలో సోవియట్ ఆక్రమణక్రింద ఉన్న కోటిమంది ప్రజలు ఇప్పుడు నిశ్చయంగా కమ్యూనిస్టులుగా ఉన్నారు. కొరియా, చైనా, కొరియా, తూర్పు యూరోపులోనూ మొత్తంమీద 47 కోట్ల 50 లక్షల జనాభా ఉంది. ఇక, కమ్యూనిస్టులు ఆయా దేశాలలో రాజ్యానికి ఎలా వచ్చిందీ సంక్షేపంగా సమీక్షిద్దాం:

బల్గేరియా: వామపక్ష సంకీర్ణ ప్రభుత్వ పూర్వకంగా పడగొట్టి కమ్యూనిస్టులు 1946 లో అధికారం స్వాధీనం చేసుకున్నారు. ప్రతిపక్షనాయకుడు నికోలా పెట్కోవ్ మీద మరణదండన విధించారు.

రుమేనియా: 1945 లో జర్మన్ సేనలు రుమేనియానుంచి నిష్క్రమించిన తరువాత మైకేల్ రాజు ఒక జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాడు. ఇది జరిగిన కొద్ది రోజులకు రష్యా సహాయ విదేశాంగమంత్రి విషిన్స్కీ బుకారెస్టు వచ్చాడు. ఈయన రాగానే దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటైంది.

హంగరీ: 1945 నవంబరు ఎన్నికలలో రైతులకు చెందిన స్మాల్ హోల్డర్స్ పార్టీకి సుమారు 54 వోట్లు, కమ్యూనిస్టు పార్టీకి 19 వోట్లు వచ్చినవి. కాలక్రమాన తరువాత కమ్యూనిస్టులు బలప్రదర్శనం చేసి సైనికశాఖను, హోంశాఖను కమ్యూనిస్టు మంత్రులకు ఇప్పించారు. మళ్లీ 1947 మార్చిలో పెద్ద ఎత్తున హింసాకాండ జరిపి ప్రభుత్వాన్ని పూర్తిగా స్వశం చేసుకున్నారు. పోలెండు: 1945 జులైలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. 1946 నవం॥లో ప్రభుత్వమందలి ప్రతిపక్ష సభ్యులసంఖ్యను మూడుకు తగ్గించేశారు. 1947 జనవరి ఎన్నికలలో కమ్యూనిస్టులు వక్రపద్ధతులద్వారా పార్లమెంటులో అధికసంఖ్యాక బలం సంపాదించి ప్రభుత్వాన్ని సంపూర్ణంగా స్వాధీనం చేసుకున్నారు.

జెకోస్లావాకియా: 1945 లో సంకీర్ణ ప్రభుత్వం స్థాపించబడింది. 1946 మే ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ మిగత పార్టీలకన్న ఎక్కువబలం సంపాదించుకున్నది కాని పార్లమెంటు మొత్తం సభ్యులలో అధిక సంఖ్యాక బలంరాలేదు. అందుచేత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పాటుచేయవలసివచ్చింది. ఇటీవలనే అక్కడకూడా ప్రతిపక్ష సభ్యులను తొలగించి, ఏకపక్ష ప్రభుత్వం ఏర్పాటుచేయబడింది.

ఇటలీ: వచ్చే ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలుస్తారనుకుంటున్నారు.

జర్మనీ: ఇక్కడ రష్యా ఆక్రమిత మండలంలో మొదట్నుంచీ కమ్యూనిస్టు ప్రభుత్వమే రాజ్యంచేస్తోంది.

పాకిస్థాన్ ముస్లింలీగ్

పునర్నిర్మాణ కలాపం

కరాచీ, మార్చి 21: చౌదరి కాలీఖుజ్జమాన్ అధ్యక్షతక్రింద పాకిస్థాన్ ముస్లిమ్ లీగ్ మహాశాఖలాలయంలో తన కార్యక్రమాన్ని ప్రారంభించినదని తెలుస్తోంది.

లీగ్ ఆశయాలివి:—పాకిస్థాన్ స్వాతంత్ర్యాన్ని,భద్రతను ముప్పురాకుండా చూడడం (2) పాకిస్థాన్ ముస్లిముల యొక్క మత, వైజ్ఞానిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ హక్కులకు భంగం కలుగకుండా చూడటం (3) పాకిస్థాన్ ముస్లిములలోనూ, రాష్ట్రాలలోనూ సోదరభావాన్ని వృద్ధి చేయటం (4) అల్పసంఖ్యాకుల న్యాయసిద్ధమైన కోర్కెలను కాపాడటం (5) ప్రపంచంలోని ముస్లింలందరి హక్కులకూ భద్రత కల్పించి పాకిస్తానుకూ తక్కిన ముస్లిమ్ రాజ్యాలకూ స్నేహం పెంపొందించటం. (6) ప్రపంచశాంతికి స్వేచ్ఛకూ, అభివృద్ధికీ దోహదం చెయ్యటం.

లీగ్ సభ్యుల ఏడాదిచందా 2 అణాలు. అయితే ప్రతిసభ్యుడూ పాకిస్తాన్ పౌరుడూ, మహమ్మదీయుడూ అయి వుండాలి.

లీగ్ కౌన్సిల్ లో 450 మంది సభ్యులుంటారు. వీరు లీగ్ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. (కౌన్సిల్ సభ్యులలో తూర్పు బెంగాల్ ప్రతినిధు లెక్కువసంఖ్య — 180 మంది.) కౌన్సిల్ నుండి అధ్యక్షుడు 15 మందిని తన కార్యవర్గ సభ్యులుగా తీసుకుంటాడు.

లీగ్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులను కౌన్సిల్ వారే ఎన్నుకొంటారు: తూర్పుబెంగాల్ 3; పశ్చిమపంజాబ్ 2; సింధు 1; సరిహద్దురాష్ట్రం 1; బెలూచిస్తాన్ 1; సరిహద్దురాష్ట్రీయ కొండజాతి ప్రదేశాలలో ముస్లింలీగ్ శాఖలు స్థాపింపబడితే వాటిని ఆమోదించటానికి లీగ్ కార్యవర్గానికి మాత్రమే అధికారమున్నది.

ఇటలీకి ట్రీస్టీ సమర్పణం

ఆఫ్రికావలసల విషయమై అమెరికా వైఖరి

న్యూయార్కు, మార్చి 21: ఇటలీకి చేరవగా నున్న ట్రీస్టీ రేవును యుద్ధానంతరము మిత్రరాజ్యాలవారు ఒక స్వతంత్ర ప్రాంతముగాజేసిరి. కాని ఇప్పుడది ఇటలీకి యిచ్చివేయవలసెనని అమెరికా, ఇంగ్లాండు ఫ్రాన్సులు నిర్ణయించినవి. రష్యాను కూడా ఇందుకు అంగీకరించవలసినదిగా కోరుచు రష్యాకు తమ నిర్ణయమును తెలియజేసెను.

ఇటలీకి ఇదివరలో ఆఫ్రికాఖండములో ఉండినటువంటి ఇరిట్రియా రాజ్యమూ ఇటాలియను సోమాలీలాండు కూడా ఇటలీ యొక్క ధర్మకర్తృత్వ పరిపాలన క్రింద ఉండవలెనని అమెరికా, బ్రిటను కోరుచున్నవి అని న్యూయార్కు హెరాల్డు పత్రిక వ్రాయుచున్నది. ఈ కరాస్త్రీ కాలోనీ లిబియా రాజ్యమును మాత్రము తిరిగి ఇటలీకి యిప్పించు విషయములో బ్రిటను అంగీకరించుటలేదు. లిబియాలో నివసించుచున్న స్వేన్సిజాతులవారు తిరిగి ఇటలీయొక్క అధికారముక్రిందకు రాకుండా చేసెదనని ఆదేశవారికి బ్రిటను వాగ్దానము చేసి యుండెను. ఆకారణము చేత లిబియా విషయములో అంగీకరించుటలేదు.

ట్రీస్టీ రేవును ఇటలీకి తిరిగి యిప్పించివేయుటకు అమెరికా బ్రిటను ఫ్రాన్సులు తమ సంకల్పమును తెలియజేయుటవల్లను ఇటలీతో ఫ్రాన్సు ఒక వ్యాపార ఒడంబడికను ప్రాసికొనుటవల్లను ఇటలీలో వచ్చే నెల జరుగనున్న ఎన్నికలయందు కమ్యూనిస్టులకు విముఖంగా ప్రజాభిప్రాయమును మరల్చుటకు అమెరికా ఫ్రాన్సు ఇంగ్లాండులు ప్రయత్నించుచున్నవని స్పష్టమగుచున్నది. జెకోస్లావేకియాలో కమ్యూనిస్టు ప్రాబల్యము హెచ్చి కమ్యూనిస్టు ప్రభుత్వమేర్పడినది. అక్కడ అట్టి సంఘటనలు జరిగినందువల్ల జాన్ మాసారిక్ మరణము సంభవించుటవల్లను అమెరికా యింగ్లాండులు యీ కొత్తయత్నమును చేసినవి. ట్రీస్టీ రేవు ఇటలీకి చాలా ముఖ్యమైనది. దానిని తిరిగి ఇటలీకి యిప్పించేయెడల ఇటలీతో యుద్ధానంతరం వ్రాసికొన్న సంధిపత్రమును చాలా మార్పుచేసినట్లగును. ఇటలీకి చెందిన వెనుకటివలస రాజ్యములు కూడా ఇటలీకి కావలెనని కోరుచున్నది. ఇటలీకి తనకిష్టమైనంత సైన్యమును నావాదళమును వృద్ధిచేసికొనుటకు అవకాశము నొసంగవలెనని కోరుచున్నది. యీమార్పులన్నియు జరుగవలెననియు సంధిపత్రము తదనుకూలంగా మార్పు కావలెననియు ఇటలీకోరుచున్నది. ఇట్టి మార్పులకు అమెరికా ఇంగ్లాండులు అంగీకరించెయెడల రష్యావిముఖంగా ఉండేయెడలను ఇటలీలో జరుగనున్న ఎన్నికలయందు కమ్యూనిస్టులు గెలువజాలరు.

ఇటలీకి అమెరికా మరొక మేలుచేయవలెనని సూచించుచున్నది. గత సంగ్రామంలో గ్రీసుమీదకు ఇటలీదండెత్తినందుకు ఇటలీ చెల్లించవలసిన యుద్ధనష్టపరిహారమును గ్రీసు వదులుకోవలయునని అమెరికా ఇంగ్లండులు గ్రీసుకోరగలవు. గ్రీసుకు కావలసిన ధనసహాయమును అమెరికా చేయగలదు. అయితే, రష్యా యొక్కవలయబడిక్రింద నున్న రాజ్యాలు కూడా ఇటలీవద్దనుండి తమకు రావలసిన నష్టపరిహారమును వదలుకొనే యెడల గ్రీసు కూడా వదులుకోగలదని మరకునిధించిరి. అదిన్నీ గాక అయ్యక్త రాజ్యసమితిలో ఇటలీకి సభ్యత్వము ఉండకూడదని రష్యా అభ్యంతరపరచెను. ఈ అభ్యంతరమును రష్యా ఉపసంహరించుకోకలసినదిగా రష్యాను అమెరికా కోరదలంచియున్నది.

ఇదివరలో ఈవిషయమై రష్యా ఒక షరతును సూచించెను. అయ్యక్త రాజ్య సమితిలో బల్గేరియాకు రుమేనియాకు సభ్యత్వము నిచ్చేయెడల ఇటలీకి సభ్యత్వమునిచ్చుటకు తాను ఆక్షేపించను అని రష్యా చెప్పియుండెను.

ట్రీస్టీ విషయములో రష్యా ప్రస్తుతము తన అంగీకారమును గాని తిరస్కారమును గా తెలియజేయక వాయిదా వేసి యుంచునని తోచుచున్నది.

మాస్కో రేడియో విమర్శ

లండన్, మార్చి 20: ట్రీస్టీని తిరిగి ఇటాలియన్లకు వప్పగించాలని, ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్సుప్రభుత్వాలు చేసిన ప్రతిపాదన, సోవియట్ కు తెలియకుండా ఇటలీ సంధి ఒడంబడికను సవరించాలనే ఉద్దేశ్యంతో చేయబడిందే ఇటాలియన్ ఎన్నికలఫలితం తమకుఅనుకూలంగా తిప్పుకోవాలనే కహతహ తమ కున్నదని, ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాన్సులు బహిరంగంగా ఒప్పుకొంటున్నట్లు యీ ప్రతిపాదన స్పష్టపరుస్తున్నది. ఈ ఎన్నికలలో అమెరికా ఏజెంట్లయిన అభివృద్ధినిరోధకులకే ఇటాలియన్ ప్రజలు ఓటు చేసేటట్లు చేయాలని, వారి ఉద్దేశ్యం. ఇది ఇటాలియన్ ప్రజలయెడ దయాదాక్షిణ్యాలతో చేసిన ప్రతిపాదనకాదు" అని మాస్కో

అణుశాస్త్రంలో కొత్త పరిశోధన

లండన్, మార్చి 21: "మెసాన్ పార్టికిల్"ను మేము కనిపెట్టామంటే మేము కనిపెట్టామని వైజ్ఞానికులు పోటీపడుతున్నారు. పరమాణు కేంద్రంలో ఉండే ఒక కణం పేరు 'మెసాన్ పార్టికిల్'. సూక్ష్మాతిసూక్ష్మమైనపరమాణు కేంద్రాలలో బ్రహ్మాండమయిన శక్తి నిక్షిప్తమయి ఉన్నదనీ, అటంబాంబుయొక్క మారణశక్తి అంతా ఈ పరమాణు కేంద్ర విస్ఫోటనంవల్ల ఉత్పన్నం అవుతోందనీ, మనం ఎరుగుదుము. పరమాణువుయొక్క సహజస్థితిలో ఈ మెసాన్ పార్టికిల్ అన్నకణం, కేంద్రంలోని అంతర్భాగాలను కొల్లాచెదరకుండా పొదివిపట్టుకొని ఉంచుతుంది. కొట్టి పరమాణు కేంద్రాన్ని విచ్ఛేదం చేయడంఅంటే, ఈ మెసాన్ పార్టికిల్ పట్టు తప్పించటమే నన్నమాట. పరమాణువుల విచ్ఛేదంచేయడం నేర్చుకొన్న తరువాత మళ్లీగాలాంతరాలకి, శాస్త్రజ్ఞులు ఈ మెసాన్ పార్టికిల్ నువృద్ధకు పట్టుకోలేపోయారు. మెసాన్ పార్టికిల్ ను మొదట ఆవిష్కరించింది బ్రిటిష్ వైజ్ఞానికులేనని ఇక్కడి అణుశాస్త్రవేత్తల అభిప్రాయం. ఆటంబాంబు నిర్మాణంలో ముఖ్యసహకారాన్ని యిచ్చిన ప్రయోగశాలలో యురేనియమును కనిపెట్టిన తరువాత మళ్లీ అణుశాస్త్రంలో దానంతగొప్ప ఆవిష్కరణ ఈ మెసాన్ పార్టికల్ ఆవిష్కరణేనని శాస్త్రజ్ఞులు అంటున్నారు. బ్రిటిషు వైజ్ఞానికులు డా॥ ఏ. జి. రోథ్ స్టర్, డా॥ సి. సి. బట్లర్, బ్రెజిల్ దేశకుడు డా॥ సెజార్ లాట్సు ఈపోటీలో ప్రధాన ప్రత్యర్థులు. ఈ ముగ్గురిలోనూ చివరకు గెలుపు ఎవరిదైనప్పటికీ, మెసాన్ పార్టికిల్ ఆవిష్కరణ బ్రిటన్ లోనే జరిగిందన్న విషయం నిర్వివాదం. ఎందుచేతనంటే బ్రెజిల్ శాస్త్రవేత్తకూడా తన అణుపరిశోధనలు బ్రిటన్ లోనే సాగించాడు.

అణుశాస్త్రవేత్తల సంఘం ప్రతినిధి ఒకడు ఇలా అన్నాడు: "మెసాన్ పార్టికిల్ ను ఏవిధంగా ఉపయోగించుకోవచ్చునో నిర్భయంగా ఇప్పుడప్పుడే ఏమీ చెప్పటానికి వీలులేదు. కాని ఒకటిమాత్రం నిస్సంశయం. అణుశక్తి పరిశోధనకు ఈ ఆవిష్కరణ చాలా సహాయకారిగా ఉండగలదు. పరమాణు శక్తికంటెకూడా ప్రచండమైన శక్తిని బహిర్గతం చేయడానికి మెసాన్ పార్టికిల్ ఉపకరించగలదని కొందరు అంటున్నారు"

కాశ్మీరులో శత్రుసైనికుల హతవం

జమ్మూ, మార్చి 21: శత్రుసైనికులు విస్తారముగా చేరియున్న రెండు ముఖ్య గ్రామములపై మొన్న భారత సైనికులు తీవ్రతమమైన దాడిగావించిరి. శత్రుమూకలు భారత సైనికులకు లోడ్పడెను. ఈ యుద్ధములో చాలామంది శత్రుసైనికులు హతులైరి. ఆయుధములు, మందుగుండు విశేషముగా పట్టుబడెను. (అ. ప్రె.)

రేడియో కడచినరాత్రి ట్రీస్టీ ప్రతిపాదనను విమర్శించింది.

యుగోస్లావియా వైఖరి

ట్రీస్టీవిషయమై, ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాన్సులు చేసిన ప్రతిపాదనపట్ల యుగోస్లావియా తన వైఖరిని వెల్లడిస్తూ యీరోజున అధికార ప్రకటన చేయనున్నదని తెలుస్తున్నది.

ఇటలీలోనూ, ఫ్రాన్సులోనూ కమ్యూనిస్టులు యీ ప్రతిపాదనను నిశితంగా ఖండించారు.

ఇటలీని యుద్ధవాతావరణంలోకి లాగడానికి చేసిన దుష్ప్రయత్నమని, దీనిని విచ్ఛిన్నం చేయాలని, ఇటలీలో స్వతంత్ర ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడి యుగోస్లావియా ప్రజలతో స్నేహసంబంధాలు పెంపొందించుకోవడంద్వారా ట్రీస్టీ సమస్య తేలికగా పరిష్కారం కాగలదని, ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటించాడు.

ఇటాలియన్ ప్రజలహర్షం

ట్రీస్టీ నగరంలో, ప్రతియింటిపైనకడచినరాత్రి ఇటాలియన్ జాతీయపతాకాలు ఎగురుతున్నాయి. ఇటాలియన్ స్వాతంత్ర్యగీతాలను పాడుకొంటూ ఇటాలియన్ ప్రజలు నగరవీధుల్లో గుంపులు గుంపులుగా గుమిగూడారు.

"ఇటాలియన్ ప్రజలకింతకన్న సంతోషదాయకమైన ప్రకటన వేరేమీలేదు" అని ఇటలీ విదేశాంగమంత్రి ఇంగ్లాండ్, అమెరికా ఫ్రాన్సులు ట్రీస్టీ విషయమై చేసిన ప్రతిపాదనగురించి అన్నారు.

ఇటాలియన్ సంధిపత్రంలో చాలా ప్రధానమైన మరకును పాశ్చాత్య రాజ్యాలు ఉల్లంఘించడానికి ఉద్దేశించాయి అని ప్రేగ్ రేడియో వ్యాఖ్యానించింది.

అమెరికా పత్రికలన్నీ యీ ప్రతిపాదనను బాగా ప్రశంసించాయి.

జమినీవారి 'చంద్రలేఖ'లో రాజప్రాసాద నర్తకులు.

'చంద్రలేఖ'

జమినీవారి 'చంద్రలేఖ' ఏప్రిల్ 9-న విడుదల అవనున్నది. ఎస్. ఎస్. వాసన్ గారు ఒక ఉత్కృష్ట ఆశయంతో నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు స్వయంగా వహించిన ఫిలిం ఇది. ఈఫిలిం తీయడానికి 3½ సంవత్సరాలు పట్టింది. 25 లక్షలకు పైగా ఖర్చయిందని వినికిడి. ప్రస్తుతం ఇది తమిళభాషాచిత్రమైనా త్వరలోనే ప్రపంచంలోని ప్రధానభాషల్లోకి వంట్లా హిందీలోకి చేసి అన్ని దేశాలలోనూ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఇన్ఫర్మేషన్ ఫిల్ముల ప్రదర్శనం

భారత ప్రభుత్వం, మళ్లీ తామూగాని, రాష్ట్రప్రభుత్వాలుగాని యీ న్యాయంగా నిర్ణయించిన ప్రచార, ప్రబోధ, వార్తాచిత్రాలను ప్రతిసినిమాహాలువారూ విధిగా ప్రదర్శించవలెనని శాసనపూర్వకంగా నిర్ణయనుందని తెలుస్తున్నది. యుద్ధకాలంలో అప్పటి ప్రభుత్వంకూడా ఈ నిబంధనలకు ఈ నిర్ణీత ప్రదర్శనలు నిర్వహించినది. ఈ విషయంలో త్వరలో మద్రాసు ప్రభుత్వం భారతప్రభుత్వంతో ఏకీభవించిందని, శాసనాలలో అవసరమైన మార్పులుచేసే సన్నాహం జరుగుచున్నదని తెలిసింది.

నగరంలో సినిమాలు

సాగర్	'చీతా లె ఆజాదీ'	(హిందీ)
వెల్లింగ్టన్	'కబీర్'	,,
స్టార్	'రాజకుమారి'	(తమిళం)
ప్రభాత్	'కన్నకి'	,,
బ్రాడ్వే	అపూర్వచింతామణి	,,
సరస్వతి	'శ్రీ మురగన్'	,,
సెలెక్ట్	'పొద్దంకి'	(హిందీ)
Casino:	'The Killers'	
Kinema Central	'Jungle Book'	
Minerva:	'Variety Girl'	
New Elphinstone:	'Relentless'	
New Globe:	'Deception'	
Raxy:	'Pardonus', & 'Sons of the Desert'	

కాఫీ,టీలపై సుంకముల తగ్గింపు

[1-వ పేజీ తరువాయి]

అవసరమని ఆర్థికబిల్లులోపున్న సెలెక్టుకమిటీ తొలగించివేసింది. ఈ విషయాన్ని ఏకేటా ప్రతిపాదించే ఆర్థిక బిల్లులో చేర్చడంకంటే, ఆదాయపుపన్ను సవరణ చట్టంలో సముగ్రంగా పరిశీలించవలసిన మార్పులుచేయడం మంచిదని సెలెక్టు కమిటీ అభిప్రాయపడ్డది.

ధర్మాదాయసంస్థలకు ఇచ్చే విరాళాలపై ఆదాయపుపన్ను వుండవలదని ప్రతిపాదన సెలెక్టుకమిటీ, ఈ విరాళంలో సగభాగానికి మాత్రమే పన్ను లేకుండా చేయాలని సిఫార్సు చేసింది. ఈ మినహాయింపు అయినప్పటికీ, ఏప్రిల్ 1వ తేదీ తర్వాత ఇచ్చే ధర్మాలకే వర్తించాలిగాని, అంతకు పూర్వంవాటికి వర్తించకూడదు.

దేశంలోని విదేశకంపెనీలు డివిడెండ్లలోనుంచి "సూపర్ టాక్సు"ను తగ్గించటానికి, భారతదేశరాష్ట్రాలలో డివిడెండ్లు ప్రకటనలను చేయడానికి అవసరమయిన ఏర్పాట్లు ఏర్పరిచిగా వుండవలసిందిని సూచించే మరికొన్ని మార్పులనుకూడా సెలెక్టుకమిటీ చేసింది. వ్యాపారలాభాలపన్ను విషయంలో "హార్లీ యాబుల్ అకౌంటింగ్ పీరియడ్" నిర్వచనంలో అదనపు సవరణను పొందుపరిచారు. భారతెక్కలుచెయ్యడం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి చెందుతుంది. ఈ అదనపు సవరణ వర్తిస్తుంది.

సాలుసరి ఆదాయం 25 వేల రూపాయలు మించిన ఇండియన్ కంపెనీలు చెల్లించవలసిన ఆదాయపుపన్ను రూపాయికి రెండున్నర అణాలవంతున మాత్రమే వసూలు చేయాలనే నియమాన్ని సెలెక్టు కమిటీ పెట్టింది. ఈ రేటును తగ్గించదన్నమాట. చిన్న ఇండియన్ కంపెనీల విషయంలో సెలెక్టుకమిటీరూపాయికి అరణాలంతువనూ మిగతా కంపెనీల విషయంలో రూపాయికి ఆరణాలంతువ "కిపెట్" (తగ్గింపు)

రేడియో వార్తలు

మద్రాసు కేంద్రం - మార్చి 24:

211 మీటర్లు: ఉదయం 7 గం. ఆరంభం, 7-30-8 తిరుగోకర్ణం యస్. రామచంద్ర అయ్యర్ వీణ 8 ఇంగ్లీషులో వార్తలు 8-15 టాకీ గీతాలు 8-30 ఎ. వి. చెల్లమ్మాళ్ గాత్రం 9 ముగింపు 12-30 కాతాదారి ఫిడేలు 1 పంకిత కాలక్షేపం 1-30 ఇంగ్లీషులో వార్తలు 1-40 టాకీ రికార్డులు 2-15 మాయవరం గణేశం గోటువాద్యం 2-45 ఫిలిం గీతాలు 3 ముగింపు 4, 4-30 స్త్రీలకు ఇంగ్లీషు కార్యక్రమం 5 గంటలకు ముగింపు 5-30 జగన్నాథ పింగళిపాట, 6 ఇంగ్లీషులో వార్తలు, 6-20 సి. యస్. రాజం గాత్రం, 7-15 పాటలు (హిందీ), 8. ఆర్. గణపతి ప్లూట్, 8-30 యం. యస్. సెలువుకృష్ణయ్యంగార్ పాట, 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-30 బి. బి. సి. వార్తలు, 10 10-30 గ్రామఫోను రికార్డులు.

41.32 మీటర్లు: ఉ 7-10. తెలుగులో వార్తలు 7-20 గ్రామఫోను రికార్డులు 31, 28 మీటర్లు. మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు. సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-15 తెలుగులో వార్తలు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 22:

వేరుసెనగ: (581 పా 1-8 ఎక్స్పోర్టు గిడ్డంగులు) పెంపిణీ (సేల్స్ టాక్సుతోసహా) బజారు రూ. 182, 184

ఆఫీసువద్ద రూ.

వేరుసెనగనూనె: ఎక్స్పెల్లర్ (టాల్ కోల్)

(సేల్స్ టాక్సుతోసహా) రూ. 285-0-0 (గ్యారంటీ)

ఆముదం బజారుదేవిరత ఎక్స్పెల్లర్ ఇంగ్లీషుకాండీ 500 పౌనులు గలది రూ. 346, 350

పొగాకుముద్రా (89 పౌను గల దస్త్రాకు) రూ. 17-8-9 19 0-9

బంగారు-వెండి కేటీ మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డు సేల్స్ టాక్సుతో సహా కల 71-8-0 పిల్లబంగారు తులం 111-4-0 మామూలు 109-8-0. సిమ సండి తులం 100-8 (?) 166-8-0 తులం వెండి 1-8 1-11-0.

పంచదార

2 అందరు "కొవ్వూరు" రూ. 108-8-0, 104 8-0

2 అందరు "ప్యారీ" రూ. 108-8-0

2 అందరు "వుయ్యూరు" రూ 103 0-0, 104-0-0

నూలుధరలు

మధుర మిల్లులు

40 నెం.	(5 పౌనులు)	రూ 10-9-6
60 నెం.	(5 పౌనులు)	రూ 18-11-6
80 నెం.	(5 పౌనులు)	రూ 23-9-0

కోయంబత్తూరు, ఇతరమిల్లులు

2" నెం కా॥	(10 పౌ॥లు)	రూ 6-6-0
4" నెం కా॥	(10 పౌ॥లు)	రూ 6-9-0
6½" నెం కా॥	(10 పౌనులు)	రూ 6-13-0
14½" నెం కా॥	(10 పౌ॥లు)	రూ 14-6-0
19" నెం కా॥	(10 పౌ॥లు)	రూ 14-8-0
40" నెం కా॥	(10 పౌ॥లు)	రూ 21-3-0
60" నెం కా॥	(5 పౌ॥లు)	రూ 18-11-6
80" నెం కా॥	(5 పౌ॥లు)	రూ 23-9-0
30" నెం కా॥	(10 పౌనులు)	రూ 17-12-6
32" నెం కా॥	(10 పౌ॥లు)	రూ 18 0-6
36" నెం కా॥	(10 పౌనులు)	రూ 20-7-0.

దిగుమతిఅైన నూలు

150 'డి'జపాను	పౌను 5 కి	రూ 11-12-0,
120 'డి'జపాను	పౌను 5 కి	రూ 12-0-0
2/150 ఇటాలి	పౌను 5 కి	రూ 13 0-0
2/120 ఇటాలి	పౌను 5 కి	రూ 18-2-0.

ఇచ్చేందుకు ఈ తగ్గింపు లాభాల ద్వారా వచ్చిన డబ్బులోనుంచి తిరిగి కూలీలకు కలిపిన మొత్తాలకు మాత్రమే వర్తిస్తుంది.

ఠాకూర్ దాస్ భార్గవ, అనంతశయనం అయ్యంగారు, ఖుర్షిద్ లాల్, విశ్వనాథదాస్ గార్లు తమ ఆక్షేపణలు ఈ నివేదికలో ప్రత్యేకంగా పొందుపరిచారు.

ఉ. వి. సహకార సంఘాల నిర్వహణ

క్రొత్తగా డిప్యూటీ రిజిస్ట్రారు నియామకం

నర్సాపురం, మార్చి 15: ఉత్పత్తి వినియోగ దార్ల సహకార సంఘముల విచారణ సంఘం వారి నివేదికపైన ప్రభుత్వం వారు చేసిన తుది నిర్ణయము ననుసరించి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలోని ఉ. వి. సంఘముల కార్యకలాపములు చూచుటకు ఒక క్రొత్త డిప్యూటీ రిజిస్ట్రారును నియమించిరి.

కవిపండిత సభలు

చోడవరం, మార్చి 16: "నవ్యమైన సాహిత్యసృష్టికి ప్రతిభమాత్రమే చాలదు వ్యుత్పత్తి అత్యంతావశ్యకం. వివిధశాస్త్ర పరిచయం అవసరం" అని ... శ్రీ వేదాల తిరువేంగళాచార్యులుగారు ఉపన్యసించిరి.

సర్వారావుపేట తాలూకా విశ్వబ్రాహ్మణ మహాజన సభ

గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠాపన

వేమవరపు రామదాసు పంతులు గారి వర్ధంతి

మహోపాధ్యాయునికి సన్మానం

వ్యాయామ శిక్షణావశ్యకత

కృష్ణాజిల్లా కలెక్టరుగారి ప్రసంగం

... జరిగిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచి పెట్టు సందర్భమున ఏర్పాటుచేయబడిన సభకు అధ్యక్షత వహించుచు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఆర్. ఎస్. మలయాళ్ప్ గారిట్లు ప్రసంగించిరి. మన దేశమునకు స్వాతంత్ర్యము లభించినది. ప్రజలే దేశమును రక్షించుకొనవలసిన పరిస్థితి వచ్చినది. కాబట్టి ప్రతివ్యక్తియు శరీర వ్యాయామ శిక్షణ పొందుట చాల అవసరము.

కలెక్టరుగారు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులనుపంచి పెట్టిరి.

గుంటూరు తాలూకా పశు ప్రదర్శనం

పెదనందిపాడు, మార్చి 14: గుంటూరు తాలూకా పశుప్రదర్శనము శ్రీ రామస్వామి ... అధ్యక్షతను గత వారంలో యిక్కడ జరిగెను. డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎన్. కామేశ్వరరావుగారు ప్రారంభోత్సవము జరిపిరి. సుమారు 100 పశువులు ప్రదర్శనములో పాల్గొనెను. ఉత్తమమైన 36 పశువులకు వెండికప్పులు బహూకరింపబడెను.

గుత్తి ఎర్రగుడి గ్రామ యువజన మహాసభ

ఒరిస్సా ఎస్టేట్ల ఉద్యోగుల రాయబారం

ఆంధ్రరాష్ట్ర సమస్య

మెడికల్ అసోసియేషన్ సమావేశం

లైబ్రరీ భవనశంకుస్థాపన

కొను సంరక్షణాలయ శంకుస్థాపన

కొల్హాపూర్ సంస్థాన సమస్య

ఇండియాప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ మాధవరావు బగల్ ప్రసంగం

కొల్హాపూర్, మార్చి 20: "కొల్హాపూర్ కొల్హాపూర్ ప్రజలదే; దానిపై పరిపాలన చేసే హక్కు కొల్హాపూర్ ప్రజలకే" అని సంస్థాన ప్రజాపరిషత్ అధ్యక్షుడు మాధవరావు బగల్ ఇక్కడ ... జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ హెచ్చరిక చేశాడు. ... ఇండియా ప్రభుత్వం పంపిన ఆదేశాన్ని ఖండించాడు. ఇండియా ప్రభుత్వం ... ధోరణిలో నడుస్తున్నదనీ, సంస్థాన ప్రజలతో సంప్రతించకుండానే ఈ నిర్ణయాన్ని చేసిందనీ కూడా విమర్శించాడు. ... (22-వ తేదీ) నాడు, సంస్థాన ... ఇండియా ప్రభుత్వం ... కలిగించుకుంటున్నందుకు ఆక్షేపణ తెలపాలని కూడా బగల్ ఉద్బోధించాడు.

"ఏ పరిస్థితికైనా మన సేనలు సిద్ధమే"

నిజాం సరిహద్దు సంఘటనలు: జబ్బల్పూర్ సైనికోద్యోగి ధైర్యం

చీరాలలో జమాబంది పనులు

గుంటూరుజిల్లా బోర్డు మెంబర్ల సమావేశము

బళ్లారిజిల్లా కాంగ్రెస్ సంఘ సమావేశం

ప్రభుత్వోద్యోగులకు సలహా

సెక్రెటేరియటు సంఘంలో మంత్రుల ఉపన్యాసం

మదరాసు, మార్చి 22: "ప్రభుత్వోద్యోగులు యిదివరకటివలె విదేశప్రభుత్వం యొక్క సాధకులు కారు, ప్రజల సేవకులే. కనక వారిపై ఖరీ మారాలి. మీరు చాల కష్టపడి పనిచేస్తున్నారు. మంత్రులు మీరు సహోద్యోగులు. మీగను మాతోటి పనివారే. కనుక మిమ్ము గురించి మా అభిప్రాయం తెలియజేయుటకు, మిమ్ము అభినందించుటకు నే నీసభకు వచ్చితిని" అని డా॥ పి. సుబ్బరాయనుగారు హోంశాఖ మంత్రి నిన్న సాయంకాలం సెక్రెటేరియటు సంఘం 2-వ వార్షికసభకు అధ్యక్షత వహించిచెప్పిరి. మంత్రి ఎ. బి. శెట్టిగారు సభలో ఉపన్యసించిరి. ముందుగ అల్పాహారవసతులిందు సభానంతరం వినోదప్రదర్శనములు జరిగెను.

ఎన్. పార్థసారథిగారు, సంఘాధ్యక్షులు స్వాగతోపన్యాసమునొసంగిరి. డా॥ సుబ్బరాయనుగారు సెక్రటేరియటు గుమాస్తాలు యితర ఉద్యోగుల సహాయం లేనిది ప్రభుత్వం జరుగుట కష్టమనియు, నిజము గుమాస్తాల చిక్కువచ్చినపుడు యీసంఘం వారు తెలివిగ ప్రవర్తించినందుకు అభినందించుచున్నాననియు చెప్పిరి. ప్రతివారు యిపుడు హక్కులకు పోరాడుచున్నారు. మంత్రులు పూర్వం జీతాలలో 1/5 వంతే పుచ్చుకొని పనిచేయుచున్నారు. మన్త్రివిషేషంవల్ల ప్రభుత్వం చాల రాబడి గోల్పోయినది. కనక గుమాస్తాల కరవుభత్యాలు ఇంతవరకు అలవెన్సులు సెంట్రలు ప్రభుత్వవారు సూచించినంతగా పెంచలేక పోయిరి. అప్పుడు లోయర్ గ్రేడ్ గుమాస్తాలెంతకష్టపడుచున్నారో నే నెరుగుదును. వారి సహాయం లేనిది మంత్రులే పని చేయలేరు. పైలన్న, నోటుప్రవద్ధతి వైటు పోలేదు. కొంతకాలం నేను పనిచేసినందున నాకు తెలుసు. గుమాస్తాల యెడ ప్రభుత్వానికెంతయు సానుభూతి గలదు. కానీ లాభాలు పంచుకొను కంపెనీ వంటిది ప్రభుత్వంకాదు కనుక, అంతేని జీతభత్యాలు గుమాస్తాలు కార్మిక సంఘాలవలె ప్రవర్తింప రాదు." అని చెప్పిరి.

ఎ. బి. శెట్టిగారు, మంత్రి కొంద వారిలా గుమాస్తాలు సెక్రెటేరియటు మారిరు. "ప్రభుత్వోద్యోగులు ప్రజాసేవకులమని భావించి, తమ వద్దకు వచ్చే ప్రజలను ఆదరించి గౌరవం యిచ్చి గౌరవం పుచ్చుకోవాలి. ప్రభుత్వం తన ఉద్యోగులనే కాక ప్రజలందరి శ్రేయమును చూడవలసి యుండి. ప్రజలు పన్నులిచ్చుతో గలకని బట్టి జీతాలు నిర్ణయించబడును. ఈ ప్రభుత్వం యిటీవల కనీసవేతనాల చట్టం ఆమోదించింది. ఫ్యాక్టరీలకు వర్తించు నియమాలు, తన ఉద్యోగులకు మాత్రం వర్తింపవా? అందుకే మీకు కొరతలేకుండ చూడగలరు. ప్రభుత్వోద్యోగుల జీతాల మార్పు కూర్పు ఆలోచనయందున్నది. అత్యధిక వేతనాలు కడు తక్కువ వేతనాల వ్యత్యాసం తగ్గించబడును.

వేగం యింటికిపొండి

అధ్యక్షులు తమ ముగింపు ఉపన్యాసమునందు, మదరాసు గుమాస్తాలు ఎక్కువ పనిచేయుటకు పేరుబడ్డారనియు, ఢిల్లీలో యిలా లేదనియు, అందుచే సెక్రెటేరియటు పనితెలియకుండా పోయిందనియు, 5 గంటలకల్లా పై అధికారులు సెలవుకున్నా సరే యిండ్లకుపోయి, పైల్సు యిండ్లకు ఎన్నడు తీసుకపోక, దీపం వెలిగించుకొంతకాలం గడిపి, కుటుంబాలతో సుఖంగా ఆరోగ్యంగా వుంటే, ఆఫీసులో పని యింకా బాగా జరుగుతుందని సలహాచేసిరి. సెక్రటేరియటు సౌఖ్యంగానుంటే మంత్రివర్గం బాగుంటుంది" అని చెప్పిరి.

వ్యాసరచన పోటీయందు గెలిచిన ఆరుణాచలంగారికి తిరుకురళు గ్రంథం బహుమతిగా నిస్తూ అన్ని భాషలలోకి ఉత్తమ గ్రంథమది యనిరి.

ఉప్పు ధర

మదరాసు ప్రభుత్వంవారు ఉప్పు ధరలను ఆయా ప్రాంతాలలో జిల్లా కలెక్టరులద్వారా నిర్ణయించిరి. కనుక ఆ ధరలు ఉప్పుధరలు కలిపి ధరలు పెంచినలో ఎక్కువధర యివ్వక, తహశీల్దారులకు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలను హెచ్చరిస్తు ప్రభుత్వ ప్రకటన వెలువడెను.

పప్పులు

విదేశ వాణిజుల మారకంనీతి ఆనిశ్చితంగా నున్నందున విదేశాలనుండి పప్పుదినుసుల దిగుమతులను ప్రభుత్వంవారు నిషేధించిరి.

కోయంబత్తూరు మిల్లులు

కోయంబత్తూరు మిల్లు పనివారు 11 మంది శనివారం ఆసెంబ్లీముందు పోస్టరు లు పుచ్చుకొని, మిల్లులు మూసినందువల్ల కార్మికులు పడుచున్న బాధలనుగూర్చి

రాజకీయాలనుండి జమయత్ ఉల్ ఉలేమా సంస్థ విరమణ

సాంఘిక, ఆర్థిక కార్యక్రమాలు మాత్రమే

న్యూఢిల్లీ, మార్చి 18: 27 సంటిల నుండి భారత రాజకీయాల్లో ఒక ముస్లిం సంస్థగా కృషిచేస్తున్న జమయత్-ఉల్-ఉలేమా-ఇ-హింద్, రాజకీయాలనుండి విరమించి, కేవలం సాంఘిక, ఆర్థిక, కార్యక్రమాలను మాత్రమే అనుసరించటానికి నిశ్చయిస్తూ యీ వేళ తీర్మానించింది. ఈ సంస్థ కేంద్ర కార్యవర్గం... అఖిల భారత ముస్లిం మహాసభ ఆదేశాన్ని, భారత విద్యామంత్రి మౌలానా ఆజాద్ హితబోధనా పాటించే విధంగా తీర్మానించింది. సమావేశానికి 212 సభ్యులు 150 మంది వచ్చారు, పాకిస్థాన్ సభ్యులెవ్వరూ రాలేదు.

మౌలానా ఆజాద్ ఈ సమావేశంలో ఈక్రిందివిధంగా ఉపన్యసించాడు: "దేశానికి స్వాతంత్ర్యం వచ్చి మతవర్గాలకు అతీతమైన ప్రభుత్వం ఏర్పడింది. కాబట్టి యిక ముందు రాజకీయాల్లో మతవర్గాలు ఉండ నవసరంలేదు. రాజకీయాల్లో మత విభేదాలు పాటించటం వల్లనే దేశం విభజించబడినది. కాని భారతదేశంలో 4 కోట్ల మంది ముస్లిములు మిగిలి పోయినారు. వీరు మత వర్గభావాన్ని ప్రదర్శిస్తే హిందువులు కూడా ప్రదర్శిస్తారు. దానివల్ల చాలా దుష్ఫలితం, కలుగుతుంది ఆదీకాక ఇకముందు మీరు చేసే రాజకీయాలు మాత్రం ఏమిటి? శాసన సభలకు అభ్యర్థులను నియమించటం. అది చాల ఇబ్బందులతో కూడి, మీరు అనవసరదూషణలకు గురికావలసివచ్చేట్లు చేస్తుంది. దీనికన్నా మీరు ముస్లింల ఆర్థిక, సాంఘిక, మత హక్కులను కాపాడటానికి, వారిలో విద్య, పెంపొందింపు వ్యాపింపచేయాలి. మీరు ఆ కార్యక్రమాన్ని చేపట్టటం అన్ని విధాలా ఉచితమయింది. మీ విద్యాబోధన కార్యక్రమానికి కేంద్రప్రభుత్వం తప్పకుండా తోడ్పడుతుంది."

జమయత్ ఉపాధ్యక్షుడు మౌలానా అహ్మద్ సయీద్, ఆజాద్ సూచనను బలపరిచాడు. మౌలానాసాహెబ్ రహ్మాన్ మొదట వ్యతిరేకించినా, పంజాబు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ సయీద్ కిచులూ బలపరిచాడు. ముస్లిములంతా కాంగ్రెసును బలపరచాలని ఆయన సూచించాడు. సమావేశం 3 గంటలసేపు చర్చించి తీర్మానాన్ని ఆమోదించింది.

శాసనసభకు తెలియజేయ ప్రబోధం గావించిరి. వారి ప్రతినిధి పరిశ్రమలశాఖ మంత్రిని చూచెను.

పనివారు తిరిగి పనిలో చేరవలదియు న్నారు, గాఫుర మిల్లులు సోమవారం (22) నుండి తెరవవలసి ప్రభుత్వంవారు మిల్లు యజమానులను కోర నిశ్చయించిరి.

ఆంధ్ర మెడికలు కాలేజీలో, గుంటూరు మెడికలు కాలేజీ విద్యార్థులను చేర్చుకొనుటకు భవనాలు భవననిర్మాణానికి, కింగు జార్జి ఆస్పత్రి అభివృద్ధి మదరాసు ప్రభుత్వంవారు రూ. 14,78,000 మంజూరు చేసిరి.

రామపాద సాగరు

రామపాదసాగరు ప్రాజక్టునకు యంత్రసామగ్రి కొనుటకు, పోలవరంలో ఉద్యోగుల యిండ్లు కట్టించుటకు రూ. 17,08,500 ఖర్చును ప్రభుత్వంవారు మంజూరు చేసిరి.

పగటి దొంగలు

మైలాపూరులో సాయంకాలం ఒక బాలిక యింటిముందు వీధిలో నిలుచొని యుండగ, ఎవడో కత్తిచూపి బెదిరించి చేతి బంగారు గాజులు గోలుసు ఎత్తుకపోయెను.

మీరుసాహేబు పేటయందు వెంకటాచల మొదలి వీధి యందు, ఒక యింటివారంతా మైలాపూరు ఉత్సవాలు చూడపోగా దొంగలు ప్రవేశించి, ఉన్న ఒక్క మునిలిదాన్ని కట్టి పడేసి రూ. 700 వస్తువులు దోచుకొనిరి.

ఆదివారం తీర్పు అక్రమంకాదు

కర్నూలు సబుమేజస్ట్రీటు ఒక క్రిమినలుకేసు ఆదివారం నాడు విచారించి ముద్దాయిని విడుదలచేయుచు తీర్పు చెప్పెను. ఆదివారం సెలవుదినం. కనుక, క్రిమినలు ప్రొసీజరుకోడు ప్రకారం ఆదివారం కోర్టు వ్యవహారాలు జరుగరాదు. కనుకను, యీ తీర్పు చక్రమంకాదని, రద్దుచేయించాలని హైకోర్టులో వెందరికేసు ఫిర్యాదీ అపీలుచేసెను. న్యా॥ పి. గోవిందమీనను గారు విచారించి, ఆదివారం చెప్పబడినంత మాత్రమున తీర్పు అక్రమమున పీలు లేదని, తాను శిక్షనుగురించి కలిగించుకో దలచ లేదని, తీర్పుచెప్పిరి.

తిరువాన్కూర్ రాజ్యాంగపరిషత్తు

అధ్యక్షుడుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

అధ్యక్షునికి సంపూర్ణముగా తోడ్పడ తనుపిళ్లే వాగ్దానము

త్రివేండ్రమ్, మార్చి 20: తిరువాన్కూరు రాజ్యాంగ పరిషత్తు నేటి ఉ॥ 11 గంటలకు ఆక్టింగ్ దివాన్ శ్రీ ఈశ్వరయ్యగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. సభవారు సంస్థాన కాంగ్రెస్ అభ్యర్థి ఏ. జె. జాన్‌గారిని ఏకగ్రీవముగా అధ్యక్షునిగా ఎన్నుకొనిరి. చిహ్నముగా ప్రతిపక్షం తప్ప తక్కిన వారందరూ సభకువచ్చిరి. సభ మార్చి 24 తేదీకి వాయిదా పడినది.

అధ్యక్షుని కుర్చీప్రక్క గాంధిమహాత్ముని పటము, ఖద్దరుమాలాలంకృతమైనది, గౌరవస్థానము నలంకరించుచుండెను. హాలులో ప్రవేశింపగానే కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ పట్టోంథాను పిళ్లేగారు దానికి నమస్కారము చేసిరి.

అధ్యక్షుని ఎన్నిక తరువాత సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెసుపార్టీ నాయకుడును అగు పట్టోంథానుపిళ్లేగారు ఉపన్యసించుచు సంస్థానమునకు బాధ్యతాయుత ప్రభుత్వమొసంగినందుకును, ఈ పరిషత్తును సమావేశపరిచినందుకును మహారాజుగారికి కృతజ్ఞతలు తెలపవలసినదిగా సభవారిని కోరిరి. సభవయోజన వోటింగుహక్కు ననుసరించి ఎన్నుకొనబడుటచే భారతదేశములో అపూర్వమైనదనిరి. ఏకగ్రీవముగా యెన్నుకొనబడినందుకు ఆయన అధ్యక్షుని అభినందించుచు ప్రజాసత్తాక రాజ్యాంగమును నిర్మింపవలసిన ఈ సంస్థకు అధ్యక్షత వహించి, సభ్యులకు మార్గముచూపుట మహాభాగ్యమనిరి. తాను అధ్యక్షునికి సంపూర్ణముగా తోడ్పడుదునని సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వ ఆందోళన పుట్టుపూర్వోత్తరములను అభ్యుదయించి, ఆపోరాటములో కష్టనష్టముల పాలయినవారిని, మహాత్ముని గౌరవ పూర్వకముగా సంస్మరించిరి. సభవారు మహాత్ముని ఆశయముల ననుసరించెదరుగాక యని ఆశించిరి. రాజ్యాంగము ప్రజాసత్తాకముగా నుండవలెనని జనసామాన్యమునకు సేవచేయుట రాజ్యాంగ ఉత్తమమగా నుండవలెనని ఆయన చెప్పెను. అందరికి ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యముండవలెననిరి. సంస్థానములో తాత్కాలిక ప్రభుత్వము అత్యవసరమని చెప్పుచు అట్టి ప్రభుత్వమును వెంటనే యేర్పరుపవలెనను ప్రార్థనను మహారాజాగారికి అందచేయవలెనని అధ్యక్షుని కోరిరి.

సభా ప్రారంభమున సభవారికి మహారాజాపంపిన శుభ సందేశమును, ప్రముఖులనుండి వచ్చినసందేశములను సభవారికి చదివి వినిపించిరి. ఆ. ప్రె.

అమెరికా అధ్యక్ష ఎన్నిక

వాలెస్ అభ్యర్థిత్వమునకు సోషలిస్టుల ప్రాతికూల్యము

జనుపలెన్, మార్చి 20: అమెరికా అధ్యక్షపదవికి హెన్రీవాలెస్ అభ్యర్థిగా నిలుచుటకు సోషలిస్టుపార్టీ ప్రతికూలముగా నున్నదా, రాబోవు ఎన్నికల సందర్భములో హెన్రీవాలెసును సోషలిస్టులు ప్రతికూలముగా ప్రచారము చేయుదురని గత 5 ఎన్నికలలో అమెరికా అధ్యక్షపదవికి సోషలిస్టుపార్టీ అభ్యర్థిగా నుండిన నార్మన్ థామస్ గారు నేడు ప్రకటించిరి. వాలెస్‌గారి ప్రచారమును కమ్యూనిస్టులు స్వాగతముసకై ఉపయోగించుకొనుచున్నారని, ఆప్రచారము కమ్యూనిస్టుల ఆశయములకు దోహదమొసంగునని తమకు నిశ్చయము గుటచేత తాము వాలెస్ కు ప్రతికూలముగా నున్నారనితార్నన్‌థామసు గారనిరి. ఐనప్పటికి ఆయన తనవైపునకు ఆకర్షించుకొనుచున్నాడని, 50 లక్షల వోట్లు ఆయనకు వచ్చునని ఆయన చెప్పెను. కమ్యూనిస్టులతో కలిసి పనిచేయుట అత్యంతానర్థదాయకమని, వీన్ని అపజయము పొందినప్పుడు వాలెస్ జయము గాంచవలసని చెప్పుచున్నాడు. వాలెస్ మార్షల్‌పథకమును ప్రతిఘటించుట అవివేకమని, శాంతిరక్షణకు నిర్మాణాత్మకమగు కార్యక్రమమును సూచించుటకు బదులు వాలెస్‌గారు రష్యను సంతృప్తి పరచు పద్ధతుల నవలంబించుచున్నారని నార్మన్ థామస్ చెప్పుచున్నాడు.

రాష్యాపై మాన్యువల్ రోక్సాసు ధ్వజము

మనిలా, మార్చి 20: ప్రెసిడెంటు మాన్యువల్ రోక్సాస్ గారు సాంటోటామస్ విశ్వవిద్యాలయములో, ఉపన్యసించుచు శాంతికోరు దేశములన్నియు అమెరికా మార్గ మవలంబించి, తృతీయ ప్రపంచ సంగ్రామమును వారించుటకై ఆయుధబలమును యెంతవరకు పెంపొందింప వీలగునో అంతవరకు పెంపొందించుకొనవలెనని చెప్పిరి. ఆయన రష్యా వైఖరిని తీవ్రముగా నిరసించి ప్రజాసత్తాకను

పాకిస్థాన్ పట్ల విధేయత

సరిహద్దు అసెంబ్లీలో డాక్టర్ ఖాన్‌సాహేబ్ పునరుద్ఘాటన

పెషావరు, మార్చి 20: ప్రతిపక్ష వర్గ నాయకుడగు డా॥ ఖాన్‌సాహెబుగారు నేడు సరిహద్దు రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెటు చర్చ సందర్భమున ఉపన్యసించుచు పాకిస్థానుయెడల తన వినయవిధేయతలను పునరుద్ఘాటించిరి.

ఆయన యిట్లు చెప్పెను:- పాకిస్థాను స్థాపనానంతరము ఖుదైఖిద్మత్గార్ సంస్థ పాకిస్థాను యెడల తన భక్తి విశ్వాసములను బహిరంగముగా వెల్లడించియుండెను. ఆగస్టు 15 తేదీకి పూర్వము మనము బ్రిటిషు సామ్రాజ్య తత్వమునకు దాసులమై యుంటిమి. ఆ సామ్రాజ్యతత్వమును ప్రతిఘటించుటకు మేము త్రికరణశుద్ధియైన మా నమ్మకలను, సిద్ధాంతములను అనుసరించి యితరులతో కలిసి పోరాడితిమి. ఆ భావదాస్యము మనలను బలహీనులనుగా జేసెను. ఈ బలహీనతవల్ల విదేశీయులపై మనము విశ్వాసముంచుకొని విమర్శను ఒండొరులపై గావించుకొనుచుంటిమి. ఒండొరులను నిందించుకొనుచుంటిమి. కాని యిప్పుడు మనము స్వతంత్రులమైనాము. ఈ సభలో మనము స్వతంత్రులముగు పాకిస్థాను పౌరులముగా ఉపవిష్టులమై యున్నాము. ఇక్పుడు మనము సువ్యాధ్యాయనమున కలిసి పనిచేసియు, సమంజసమును, నిర్మాణాత్మకమును అగు విమర్శలు గావించియు, సమష్టిగా మన ప్రజలకు సేవచేయ ప్రయత్నింపవలెను." (అ. ప్రె.)

...శాంతము చేయుటకును, కమ్యూనిజమునకు మార్గము చక్కజేయుటకును ప్రతి దేశములోను రాజకీయ పంచమ పంక్తి యున్నదని చెప్పిరి. శాంతి కోరు ప్రతి దేశము శాంతిరక్షణకై అమెరికా గావించుచున్న ప్రయత్నములకు తోడ్పడినప్పుడే, ప్రతిదేశము అమెరికావలె పోరాటమునకు నడుము కట్టినప్పుడే తృతీయ ప్రపంచ మహాసంగ్రామము వారింపబడిన దగునని ఆయన చెప్పెను.

ఇటలీ సోషలిస్టులకు మందలింపు

లండను, మార్చి 20: అంతర్జాతీయ సోషలిస్టుకమిటీ సమావేశము లండనులో నేడు జరిగినది. ఈసభలో ఒక తీర్మానము చేయబడెను.

పోలెండులోని సోషలిస్టులున్నూ, ఇటలీలోని సోషలిస్టులున్నూ చాలా వినాశకరమైనమార్గము త్రొక్కుచున్నారనియు కెకోస్లోవేకియా వలె తమ దేశము లు కూడ బలిపించబడుటకు దారితీయుచున్నారనియు ఆ తీర్మానములో నిర్వచించబడెను. ఈవిషయముగా ఇటాలియను సోషలిస్టులను అనగా సిగ్నోర్ నెన్నిగారి పార్టీవారిని నిందించుటవల్ల అందుకు అధికేపణగా వారు సభలోనుండి లేచిపోయిరి.

రేపటిసభలో వీరు పాల్గొనరు. రేపటి సభలో మార్షలు పథకమునుగూర్చి చర్చింపబడును.

పైచెప్పిన తీర్మానములో ఆయాతూర్పురాజ్యాలను ఒక ప్రత్యేక కూటంగా ఏర్పరచినందుకు ఆచటి కమ్యూనిస్టులే కారకులనియు వారిమూలంగా ఐరోపా ఖండము రెండుగా చీలిపోవుటకు కారణమైనదని చెప్పబడెను.

సంపాదకలేఖలు

బ్రాంచి పోస్టుమాష్టర్ల కష్టాలు

అయ్యా;

ఇండియా పోస్టల్ శాఖలో బ్రాంచి పోస్టుమాష్టర్లు ఇప్పుడు పడుచున్న బాధలు చెప్పతరము కాకున్నవి. వాటిలో జీతాలు రికార్డులు ఈ రెంటికీ సంబంధించినవి ముఖ్యమైనవి. జీతాలు చాలతక్కువ. ఇచ్చు 5, 6 రూపాయలు. కాగితం, లక్క, సిరా వగైరా ఇందుమించుగా (శేషమేగను) సరి పోవును. మిగులునది చాకిరిమాత్రమే. యీ దశాలమంలో రవు బట్టెమలు చూచినచో ఇతర అన్ని శాఖలకన్న చాలతక్కువ. ఏమంటే, ఇదిఏమిఅని అడిగినచో ఇది ఉపకారవేతనమంటారు. గౌరవ ఉద్యోగమంటారు. గౌరవ ఉద్యోగమైనపుడు గౌరవముగా ఈ వసతులుగాని పెద్ద, పెద్ద రిపోర్టులు, సంజాయిషీలు ఎందుకో? సమాధానాలు వ్రాయుట అలక్ష్యమైన రిమైండర్లు?

పోతే ప్రస్తుతం రికార్డుకొరకు పడుచున్న బాధలు చెప్పతరము గాదు. అకౌంటు ఆఫీసులకు కాగితాలకు వ్రాస్తే మావద్ద స్టాకు లేదంటారు. డిపోనుండి వచ్చుట లేదంటారు వీటిమూలకంగా తెలియుచున్న దేమంటే స్టాకు డిపోలో గూడా భాషాద్వేషాలు కలిగియున్నాయి. అందు ముఖ్యముగా మన మద్రాసు డిపోలో ఆంధ్ర, అరవ భేదము పాటించుచున్నట్లున్నది. వినుచున్నాము. ఇది చాల అన్యాయము. ఘోరము. కొంతమంది బ్రాంచి పోస్టుమాష్టర్లు జన్మలు, అకౌంటు పుస్తకాలు, డి. ఎ. ఫారాలు వగైరాలు చూచి ఎ. తకాలమైనదో?

ఈ విషయమున బ్రాంచి పోస్టుమాష్టర్ల కనుకూలముగా అధికారులకును, తపాలా యూనియన్లకును ఫిర్యాదు చేయవలెను. ప్రభుత్వము వీరి ఇబ్బందులు పరిశీలించి న్యాయము జరుపవలెను.

కె. నరసింహారావు,
రాంబోట్లపాలెం.

* * *

ఆంధ్రులకు అన్యాయం

అయ్యా,

ఆంధ్రదేశంలోగల రైలు స్టేషనులలోని ఫలహారశాలల కంట్రాక్టులన్నియు మళయాళీ, అరవల చేతిలోనే ఉన్నవి ఆంధ్రుల చేతిలో నున్న బహుకొద్ది కంట్రాక్టులనుగూడ రైల్వే అధికారులు తొలగించుటకు పూనుకొనుచున్నారు. సూళ్లూరుపేట ఆంధ్రదేశములో నున్నది. ఈ రైలు స్టేషనులో చాలకాలమునుండి ఫలహారశాలల కంట్రాక్టరుగానున్న ఒక ఆంధ్రకంట్రాక్టరును ఏప్రిల్ 1 నుండి తొలగించుచు ఎం. ఎస్. ఎం. రైల్వే అధికారులు ఉత్తరవు లుచేసిరి. ఈ కంట్రాక్టును ఒక అరవవానికి యివ్వదలని ప్రకారముగా వున్నది. ఆంధ్రులకు అన్యాయము చేయవలెనని ఉద్దేశ్యము రైల్వే అధికారులలో ప్రబలముగా నున్నది. రైల్వే అధికారుల యీ చర్యలే స్పష్టీకరించుచున్నవి. కేంద్ర ప్రభుత్వములోని రైల్వే అధికారులు యీ విషయమై తగు చర్య తీసుకొని ఆంధ్రదేశంలో గల రైలు స్టేషనులలోని ఫలహారశాలల కంట్రాక్టులను ఆంధ్రులకే యిప్పించవలసిందని కోరుచున్నాను.

యాగాటి రామలింగం,
సూళ్లూరుపేట.

* * *

పండితుల వేతనములలో వ్యత్యాసములు

అయ్యా,

పండితుల వేతనముల విషయమై ప్రభుత్వమువారు యిటీవల చేసిన ప్రకటనలో, 1926 సం. నకు పూర్వమునుండి పనిచేయుచు, ప్రాచ్యభాషా పట్టములేని పండితులకు, 45-2-85 స్కేలు నిర్ణయించబడెను. ఈ పండితులు 25 సం॥ అనుభవముకలిగి, ప్రస్తుతము హైస్కూల్ ఫారములకు భాషాబోధకులుగనున్నారు. హైస్కూల్ ఫారములకు భాషాబోధకులుగ, నూతనముగా చేరిన పండితులు, వీరికంటె ఎక్కువ వేతనములు పొందుచున్నారు. ఒకే ఫారములలో భాషాబోధకులుగనున్న యీ పండితులకు, వేతన విషయములో వ్యత్యాసము చూపించుట అన్యాయము. కాబట్టి ప్రభుత్వమువారు యీ వ్యత్యాసము తొలగించి హైస్కూల్ ఫారములకు బోధనచేయు పండితులందరికి సమాన వేతనములు లభించునట్లు ఉత్తరువులు జారీ చేయవలసిందని కోరుచున్నాను.

ఎ. శేషగిరిరావు,
పాలకొల్లు.

Edited. Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St. Madras

రైతులకు భూములు

సౌరాష్ట్రప్రభుత్వ చర్య

రాజకోట, మార్చి 20: కథియవారులో చాలామంది రైతులు వారి భూముల నుంచి వెడలగొట్టబడియుండిరి. 1948 సం॥ ము జనవరి 1 తేదీ అనంతరము జరిగిన ఇట్టి బలవంతపు తొలగింపులు చెల్లవని శాసనము గావించ సౌరాష్ట్రప్రభుత్వమువారు నిశ్చయించియున్నారు. ప్రధాని ఎచ్. ఎస్. దేబారుగారి ప్రేరేపణపై వారిట్టి నిర్ణయముచేసిరి. చాలామంది వారి భూములనుండి వెడలగొట్టుటవల్ల శాంతిభద్రతలకు భంగముకల్గవచ్చునని భయమేర్పడి యున్నదని, ఇట్టి ఉపద్రవము జరుగకుండా చేయుటకుగాను ఈ చర్య గైకొనబడుచున్నదని ఒక అధికారప్రతినిధి చెప్పెను. కథియవారులో 1938-39 సత్యాగ్రహములో పాల్గొనుటవల్ల భూములకంటె వెడలగొట్టబడినవారికి వారి భూములు తిరిగి యిచ్చెదరని గూడ తెలియుచున్నది. బార్డోలీ సత్యాగ్రహములో పాల్గొన్నవారి విషయమున బొంబాయి ప్రభుత్వమువారు యిట్లు చేసియుండిరి.

అ. ప్రె.

నిర్మాణకార్యకర్తలసభ, ఏజన్సీప్రజల వినతిపత్రం

సేవాగ్రాం, మార్చి 14: అఖిలభారత ఏజన్సీ ప్రజల తరఫున, ముఖ్యంగా ఆదివాసుల తరఫున చిన్న శ్రీ పుసులూరి కోదండరామయ్య, పి. వి. రంగాచార్యులు గారు, శ్రీ రాజేంద్రబాబు, స్వరాజ్య గా ర్ఘరు, అచ్చట సమావేశమైన యితర కార్యకర్తలకు ఒక వినతి పత్రం సమర్పించిరి.

ఆదివాసులూ, ఏజన్సీ ప్రదేశములూ బ్రిటిష్ పరిపాలనవల్ల అణగంటిపోయి. స్వతంత్ర భారతదేశం వెంటనే ఈ సమస్యయెడ ప్రత్యేకశ్రద్ధ తీసికొని యభివృద్ధి విధానం యేర్పరచియెడల కొండజాతులు త్వరలో నశించిపోగలరు. ఆ కారణంచే అఖిలభారత కాంగ్రెసుసంఘ కార్యాలయంలో ప్రత్యేకం ఈ కారకు ఒకశాఖ ఏర్పరచి పని జరిపించవలెను. నూతన రాజ్యాంగ విధానముల జరుగువరకూ కేంద్రప్రభుత్వంలోనూ, రాష్ట్ర ప్రభుత్వముల లోనూ గౌరవ సలహాదార్ల నేర్పర్చి తగు కేటిని పని జరిపించవలెను అనికోరిరి. ఒ. వి.

శ్రీ చంద్రమౌళిగారి తిరువణ్ణామలై యాత్ర

పురపాలకసంఘ సన్మానం

మద్రాసు, మార్చి 21: స్థానికశాఖామాత్యులు గౌ॥ కల్లూరి చంద్రమౌళిగారు నిన్న ఉదయం కారులో తిరువణ్ణామలై వెళ్లి రమణమహర్షిని, రమణాశ్రమమును సందర్శించి రాత్రికి మద్రాసు తిరిగి వచ్చిరి. మంత్రిగారు తిరువణ్ణామలై చేరటతోడనే పౌరకేంద్రములో పట్టణ కాంగ్రెసుసంఘమువారు ఎదుర్కొలు చేసిరి. ఏనుగుచే వందనము చేయించిరి. శ్రీ చంద్రమౌళిగారు, మేదూరి నాగేశ్వరరావు, అరణిరావు, సూరకల వీరరాఘవయ్య, పెరుమాళ్ స్వామి రెడ్డిగారలతో శ్రీ గంగులకు రమణమహర్షి దర్శనముచేసుకొని, గోసంరక్షణశాలను, అతిథి అభ్యాగతి మందిరమును, మహర్షి తమ మాతృమూర్తికి నిర్మించుచున్న సమాధిని దర్శించిరి.

అనంతరము పురపాలక సంఘమువారి సన్మానపత్రము నందుకొనిరి. శ్రీ చంద్రమౌళిగారు తిరువణ్ణామలైలో హిందు ముస్లిం సఖ్యత అవసరమనియు, పురపాలక సంఘమువారు హిందూ వీధుల పేర్లను, ముస్లిం పేర్లు పెట్టి మార్చుట అందుకు తోడ్పడదనియు, ఆ తీర్మానమును మార్చవలసి ఉండునేమో తెలిపి, ఇప్పటి స్థానికసంస్థల చట్టము పూర్తిగా మారవలెననియు, మరొక చట్టమును తయారుచేయుచున్నామనియు, బాధ్యతలతోపాటు ధనమును గూడా స్థానికసంస్థలకు ఇచ్చుటయే దాని సంకల్పమనియు, పంచాయతీబిల్లు త్వరగా తెచ్చుటకు యత్నించుచున్నామనిరి.

స్థానిక అర్బను బ్యాంకును దర్శించి సన్మానపత్రమునందుకొనిరి. సహకారోద్యమము వృద్ధి నొందవలెననియు, సహకార సంఘముల ద్వారా వ్యవసాయ పనిముట్లను పంచుటకు తీర్మానించితిమనియు, ఆడిట్ ఫీజు వసూలుచేయు విషయము పునర్విచారణచేయుచున్నామనియు తెలిపిరి. బ్యాంకు డైరెక్టర్లు మంత్రిగారికి విందుచేసిరి.

మధ్యాహ్నం పట్టణ కాంగ్రెసువారు అల్పాహారవిందు చేసిరి. శ్రీ చంద్రమౌళిగారు తెనుగులో మాట్లాడుచూ తిరువణ్ణామలై పట్టణమును ఆదర్శపవిత్ర క్షేత్రముగా తయారుచే యవలెననిరి. అనంతరం శ్రీ తేజుగోపాల అరుణాచల ఆలయమును దర్శించిరి. అర్చకులు మంత్రిగారికి పూర్ణ సత్కారముచేసి ప్రసాదము నొసగిరి. రాత్రి 9 గం మంత్రిగారు మద్రాసు చేరిరి.

"పాకిస్తాన్ విద్రోహులను పూర్తిగా నిర్మూలిస్తాము"

బెంగాలీ భాషావాదులకు, కమ్యూనిస్టులకు, జిన్నా హెచ్చరిక

ఢక్కా, మార్చి 21: "తిరిగి తూర్పు బెంగాల్ ను ఇండియన్ యూనియన్లో కలిపి వేయాలని కొంతమంది విద్రోహులు ప్రయత్నిస్తున్నారు. యీ ఐంచెకలమనుషులను, ఈ పంచమాంగదళంవారిని మేము యెంతమాత్రమూ సహించము. నిర్దాక్షిణ్యంగా వారిని నిర్మూలించి వేస్తాము. బెంగాలీ భాష అనాదరించబడుతున్న దని వారు దుష్ప్రచారంచేసి, మీలో రాష్ట్రీయ విశ్వాసాన్ని పురికొల్పుతున్నారు. పాకిస్తాన్ రాజభాష ఉర్దూ మాత్రమే. దానికి వేరే మార్గం ఉండదు. మీ రాష్ట్రభాషగా దేనిని నిర్ణయించుకుంటారో మీకే వదిలి వేస్తున్నాము. ఈ సందర్భంలో కమ్యూనిస్టులు మొదలైనవారు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. వారిని పాకిస్తాన్ సహించదు. తూర్పు బెంగాల్ పాకిస్తాన్నుంచి విడిపోయేందుకు ఆశించేవారంతా కలలుకంటున్నారనే చెప్పాలి. పాకిస్తాన్ బలవత్తరమైనరాజ్యం కావాలంటే మీరు ముస్లింలీగును బలపరచండి" అని పాకిస్తాన్ గవర్నర్ జనరల్ కాయిదే అజాం జిన్నా ఈ రోజు సాయంత్రం ఢక్కాలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించాడు.

సమావేశానికి 2 లక్షలకు పైగా ప్రజలు వచ్చారు. తూర్పు బెంగాల్ గవర్నరు సర్ ఫ్రెడరిక్ బోర్న్, ప్రధాని నజీముద్దీన్, ఇతర మంత్రులు, బెంగాల్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు మౌలానా అక్రమ్ఖాన్ మొదలైన ప్రముఖులు సమావేశానికి వచ్చి గవర్నర్ జనరల్ కు స్వాగత మిచ్చారు.

జిన్నా ప్రసంగం

గవర్నర్ జనరల్ జిన్నా ఈ క్రింది విధంగా ఉపన్యసించాడు.

"ప్రపంచంలో కల్లా ఎక్కువమంది ముస్లిములు ఒకేచోట నివసిస్తున్న ఈ తూర్పు బెంగాల్లో, ఇటువంటి రాష్ట్రానికి రావటానికి నేనెంతో సంతోషిస్తున్నాను. మిగిలిన పాకిస్తానుకు ఎంతో దూరంలో వున్నప్పటికీ, తూర్పు బెంగాల్ కు పశ్చిమ పాకిస్తాన్తో సంబంధం తెగిపోయినదని ఇతరులు అంటున్న దాంట్లో నిజమేమీ లేదు. పాకిస్తాన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ తూర్పు బెంగాల్ ను గురించి ఆలోచిస్తూనే వున్నది. నేనూ, పాకిస్తాన్ ప్రధానీ, ఇతర ఉద్యోగులూ, తరచుగా ఇక్కడికి వస్తూ వుంటాము.

మీరు ఈ 7 నెలలుగా చేసిన ఘనకార్యాలను నేను ప్రశంసించవలసివున్నది. పాకిస్తాన్ను ఏర్పడకుండా చేదామని ప్రయత్నించి విఫలులైన శత్రువులు మనకు ఆపదలు కలిగించాలని అనేక ప్రయత్నాలు చేశారు, చేస్తున్నారు. నూతన రాజ్యస్థాపనలో ఉన్న సమస్యలకు తోడు ఈ కుయత్నాలను కూడా మీరు ధైర్యంగా ప్రతిఘటించారు. ఉద్యోగులమార్పిడివల్లవచ్చిన ఇబ్బందులను తొలగించి ప్రభుత్వ వ్యవస్థను సరిగా నెలకొల్పటం, ముంచుకువచ్చిన క్షామ ప్రమాదాన్ని తొలగించటం, దేశంలో శాంతిభద్రతలు కాపాడి, అల్పసంఖ్యాకులను రక్షించటం, మొదలైన కార్యాలను మీరు ప్రశంసనీయంగా నిర్వర్తించారు.

ఇండియాపై విమర్శ

మా రాష్ట్రంలో అల్పసంఖ్యాకులకు ఇవ్వబడుతున్న రక్షణ, ఇండియా లోని ఏ రాష్ట్రంలోనూ ఇవ్వబడటం లేదు. కాని ఇక్కడి అత్యాచారాలకు తాళలేక పదిలక్షలమంది ఇండియాకు వచ్చారని ఇండియా పత్రికలు ప్రచారం చేస్తున్నవి. అసలు మొత్తం వెళ్లినవారు 2 లక్షలకు మించరు. వారు వెళ్లినప్పటికూడా, ఇక్కడ ముస్లిములు పెట్టే బాధల వల్ల కాదు, భారత నాయకుల్లో కొందరుచేస్తున్న యుద్ధ ప్రచారంవల్లనే వారు వెళ్లిపోయినారు. వారెంత దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ ఇంకా ఈ రాష్ట్రంలో 120 లక్షల అల్పసంఖ్యాకులు వున్నారు.

మీరు నాకు స్వాగతమిస్తూ, మీ రాష్ట్ర పరిశ్రమలనూ, వ్యవసాయాన్నీ అభివృద్ధిచేయటంలో సహాయం చేయుమనీ, పాకిస్తాన్ సైన్యంలో ఎక్కువమందిని చేర్చుకోమనీ, మీ రాష్ట్రానికి పశ్చిమ పాకిస్తాన్తో రవాణా సౌకర్యాలను అధికంగా నెలకొల్పి, అన్ని విధాలా సాయపడమనీ విజ్ఞప్తిచేశారు. పాకిస్తాన్ పరిపాలనలో మీకుతగిన సంస్థానాన్ని ఇవ్వవలసినదని కూడా మీరు కోరారు. ఈ అన్ని కోర్కెలకూ మేము సుముఖులమే. మీకు అన్నివిధాలా తగిన సహాయం చేయబడుతుంది.

మీలో ఐక్యత అవసరం

మీరు సాధించిన ఘనకార్యాలన్నిటికీ మిమ్మల్ని ప్రశంసిస్తూ ఇప్పుడు మీలో లోపాలను కూడా విమర్శిస్తాను. విమర్శించవలసి వున్నది. మీ ప్రభుత్వం పట్ల మీ కర్తవ్యాలు బయటపడ లేదు. మీ ప్రభుత్వ (ప్రతి) ప్రభుత్వం పరిపాలన లోపరహితమైనదని నేను చెప్పను. కాని దానిని అభివృద్ధి చేయటానికి ఎంతో వీలున్నది. ప్రస్తుత రాజ్యాంగాన్ననుసరించి మీరు ఈ ప్రభుత్వాన్ని మార్చదలుచుకుంటే, ఆ అధికారంకూడా మీకు ఉన్నది. కాని నేడు మీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న కష్టపరిస్థితులనూ, అది సాధించిన ఘనకార్యాలనూ, పాకిస్తాన్ నే ఆవరించుకునివున్న క్లిష్టపరిస్థితులనూ, గమనించాలి మీరు సరైన విమర్శలు చేయండి. పాకిస్తాన్ నాశనమైపోతుంది. ఇంత కష్టపడి పాకిస్తాన్ను సాధించి, మీరే చేతులారా నాశనంచేసు కుంటున్నారా? (లేదు, లేదు, అని కేకలు) దానిని బలపరచాలన్న కోరిక మీకు ఉన్నదా? (ఉన్నది; ఉన్నది.) అట్లాగయితే మీరు మీలో విభేదాలన్నీ మరచిపోయి ఏకంగా నిలబడాలి. ముందు మన దేశం బలిష్ఠమయితే, తరువాత వివిధ వర్గాలకూ, పక్షాలకూ సకమంగా ఏర్పాటుచేసుకోవచ్చు.

పాకిస్థాన్ విద్రోహులు

ఇప్పుడు మీకొక హెచ్చరిక చేయవలసివున్నది. విదేశాల డబ్బుకు అమ్ముడయి, ప్రజల్లో విభేదాలు కలిగించటానికి మీలో కొందరు ప్రయత్నిస్తున్నారు. పాకిస్తాన్ను విచ్ఛిన్నంగా భగ్నం చేయాలని వారు సంకల్పించారు. మీరంతా జాగ్రతగా అప్రమత్తులై వుండాలి. ఆకర్షణీయంగా కనపడే నినాదాలకు మీరు లొంగిపోకూడదు. ఆ విద్రోహులు, పాకిస్తాన్ ప్రభుత్వం, తూర్పు బెంగాల్ ప్రభుత్వమూ కలిసి బెంగాలీ భాషను నాశనం చేయటానికి ప్రయత్నిస్తున్నవని దుష్ప్రచారం చేస్తున్నారు అంతకన్నా అబద్ధం ఇంకొకటి లేదు. మీలో కొందరు కమ్యూనిస్టులు, కొందరు విదేశీయుల గులాములు ఉన్నారు. తూర్పు బెంగాల్ ను తిరిగి ఇండియన్ యూనియన్లో కలపాలని వారు ప్రయత్నిస్తున్నారు. వారి విషయమై మీరు జాగ్రత వహించాలి. అట్లా భావించేవారంతా కలలు కంటున్నారని నా దృఢ విశ్వాసం.

పాకిస్తాన్ భాష

పాకిస్తాన్ రాజభాష ఉర్దూయే. దానికి తిరుగులేదు. బెంగాలీని రాజభాష చేయాలన్న వారి ప్రయత్నాలు ముస్లిముల్లో విభేదాలు కలిగించటానికే. మీ రాష్ట్రభాష బెంగాలీయా, మరేదో, మీ ప్రతినిధులే నిర్ణయిస్తారు. పాకిస్తాన్ భాష విషయమై ఇతర విధాలుగా భావించే వారు దేశద్రోహులుగా పరిగణించబడతారు. మీలో రాష్ట్ర దురభిమానంకూడ విజృంభించినట్లు విన్నాను. అది ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. పంజాబీ, సింధీ, పఠాన్, బెంగాలీ, బెలూచీ అంతా ముస్లిములే. అమెరికావారు నీగ్రోలతో కలిపి వివిధ జాతీయులంతా అమెరికన్ జాతిగా ఏ విధంగా భావించుకుంటున్నారో, అట్లాగే మీరంతా ఒకే జాతికి చెందిన ముస్లిములు. అదేవిధం షియాలు, సున్నీలు మొదలైన విభేదాలు మనలో వుండకూడదు.

విద్యార్థులకు హెచ్చరిక

మనం దేశద్రోహులనూ, పంచమాంగ దళంవారినీ ఎంత మాత్రము నిర్దాక్షిణ్యంగా నిర్మూలించి వేస్తాము. ప్రజలు అప్రమత్తులైవుండి వారిని కనిపెట్టాలి. విద్యార్థులు వారి వలలో పడుతున్నారు. వారిమీదనే పాకిస్తాన్ భవిష్యత్తు ఆధారపడి వున్నది. కాబట్టి వారు పంచమాంగదళ ప్రచారాలకు మోసపోక పాకిస్తాన్ శ్రేయస్సుకై మాత్రమే కృషిచేయాలి. వారు అనవసర కాలహరణం చేయక తమ చదువులపట్ల శ్రద్ధవహించాలి.

ముస్లింలీగే శరణ్యం

పాకిస్తాన్ బలిష్ఠం కావాలన్నా, మన శత్రువుల ఎత్తులు విఫలం కావాలన్నా, ఇప్పుడు ముస్లింలీగే మనకు శరణ్యం. అష్టకష్టాలుపడి పాకిస్తాన్ను సాధించిన ముస్లింలీగే, ప్రస్తుతం దానిని నిలబెట్టగలదు. ప్రజలంతా ఏకగ్రీవంగా దానిని సమర్థించాలి. మిగిలిన పక్కదారుల పార్టీలను తృణీకరించాలి. నేను మిమ్మల్ని ఒక్క ప్రశ్న అడుగుతాను. మీకు పాకిస్తాన్లో నమ్మకం ఉన్నదా?

జనం: ఉన్నది! ఉన్నది!

జిన్నా: పాకిస్తాన్ వచ్చినందుకు మీరు సంతోషిస్తున్నారా?

జనం: ఆ! ఆ!

జిన్నా: తూర్పు బెంగాల్ కానీ, పాకిస్తాన్లో మరే ప్రాంతంకానీ, ఇండియన్ యూనియన్లో కలవటం మీకు ఇష్టమేనా?

జనం: ఇష్టంలేదు! లేదు!

జిన్నా: అట్లాగయితే ముస్లింలీగును సమర్థించటమే మీకు తరుణోపాయం. మీరంతా ఏకంగా నిలబడి పాకిస్తాన్ను బలవత్తరం చేయాలి.

పాకిస్తాన్ జిందాబాద్!"

ఆమె వాయువుపోట్లను ఏ మందు కుదర్చలేదు

ఆమె కృశ్చెన్ వాడుటకు మొదలుపెట్టింది

ఇప్పుడు కొత్తమనిషిలా వుంది

ఆమెకు కృశ్చెన్ యే విధంగా పనిచేసిందో మీకు తెలపాలని వున్నది. ఇతర వాయువుపోట్ల బాధితులు, గూడా యీ విషయాన్ని తెలియగోరుతారు. అందుచే ఆ ఉత్తరం దిగువ ప్రచురించడమయినది.

"నేను వాయువుపోట్లతో విపరీతంగా బాధపడేదాన్ని. రకరకాల మందులు వాడాను. అందులో కొన్ని చాల ఖరీదైనవి. నాకు బాధానివారణ యేమాత్రమైనా అది కృశ్చెన్ వల్లనే నని నిశ్చయముగా చెప్పగలను. కొన్ని నెలలుగా కదలలేక పోయేదానిని. కృశ్చెన్ వాడిన తర్వాత కొత్త మనిషిగా తయారయాను. అది నా కేవిధంగా పనిచేసిందో స్నేహితు లందరికీ చెప్పదలచుకున్నాను."—(Mrs) ఎ. ఎ.

వాయువుపోట్లను నివారించడానికి చేయదగిన మొట్టమొదటిపని ప్రేగులను తెరచి వుంచి మూత్రాశయము ఎప్పటికప్పుడు ఖాళీగా నుంచు చుండవలెను. ఆ పనిని కృశ్చెన్ చేస్తుంది. ఎందువల్లనంటే అది సుఖవిరేచనకారి.

మూత్రాశయమునుండి ఉపద్రవకారకములైన ద్రవాలు, విషాలు, కడిగివేయబడును. సహజముగాను, సక్రమంగాను, ప్రేగులు పని చేయడానికి తగిన బలాన్నిస్తుంది. దానికి ప్రతిఫలంగా వాయువుపోట్లన్నీ పోయి కొత్తతేజస్సు, ఓజస్సు వస్తాయి. నేడే కృశ్చెన్ తీసుకోవడం ప్రారంభించండి. ప్రతి కెమిస్టూ, డీలరూ కృశ్చెన్ సాల్టులు అమ్ముతారు సీసా 1-8 ధర రు 1/10. No. 4.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

దిగువ సెక్షనులపై బ్రిడ్జీల పునర్నిర్మాణమునకు మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, చీఫ్ ఇంజనీరింగు వారిచే, 1948-వ సంవత్సరం ఏప్రిల్ 22-వ తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటలవరకు విడివిడిగా సీల్డు టెండర్లు తీసికొనబడును.

(1) ఆరోక్కోణం-బళపల్లె మధ్య	బ్రాడ్ గేజ్ సెక్షను
(2) బళపల్లె-ఉరంపాడు ..	రైలుపై
(3) ఎర్రగుంట్ల-రైదూరు ..	బ్రాడ్ గేజ్ సిస్టం
(4) పాకాల-గూడూరు మధ్య మీటర్ గేజ్ సిస్టం	

సెట్టు 1-కి 10 రూపాయలు చొప్పున చెల్లించి, వివరాలు పొందవచ్చును. టెండర్ల ఫారాలు ఇతర వివరాలు ఆఫీసులో యివ్వబడును.

టెండరు 1 కి రు 500/-లు చొప్పున ధరావతు సొమ్ము ముందుగా చెల్లించవలెను.